# ది బాంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

## The Bombay Andhra Mahasabha & Gymkhana

సంపుటి - 80 సంచిక - 03 - 04 మే - జూన్ - 2014

తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల..

# దర్పణం



# Sri Sai Enterprises

**CIVIL, ELECTRICAL ENGINEERS & CONTRACTORS**

(An ISO 9001: 2008 Certified Company)

Tel. (Off.): 022 6525 0965
Telefax : 022 2781 0463
Mob. : +91 93236 40922



Prop. **Kasi Reddy**

**Off.: Shop No. 14, Shivshankar Bldg.-II, Sector - 15**
**Plot No. 17, Sanpada, Navi Mumbai - 400 705**

**E-Mail: srisai_kreddy@yahoo.co.in**
**Website: www.srisaikreddy.com**

Advt.

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

## The Bombay Andhra Mahasabha & Gymkhana

10-C, Lakhamshi Napoo Road, Dadar (E), Mumbai - 400014, Tel.: 24144377 / 24144388, Fax : 24119832

E-mail: mahasabha@gmail.com   Web: www.bamsg.org



# దర్పణం

**అధ్యక్షులు / సంపాదకత్వం**
**సంకు సుధాకర్**

**ప్రధాన కార్యదర్శి / సహకారం**
**యాపురం వెంకటేశ్వర్**

**పదాధికారులు**
**అనుమల్ల రమేశ్**
ఉపాధ్యక్షులు, పరిపాలనా శాఖ
**గట్టు నర్సయ్య**
ఉపాధ్యక్షులు, సాంస్కృతిక శాఖ
**నడిమెట్ల యెల్లప్ప**
ఉపాధ్యక్షులు, సాహిత్య, జింఖాన
**రాపెల్లి పరమేశ్వర్**
కోశాధికారి

**యెలిగేటి రాజ్‌కుమార్**
సంయుక్త కార్యదర్శి, పరిపాలనా శాఖ
**శ్రీమతి రాధామోహన్**
సంయుక్త కార్యదర్శి, సాంస్కృతిక శాఖ
**వేముల మనోహర్**
సంయుక్త కార్యదర్శి, సాహిత్య, జింఖాన
**ఏ.వి. నాగేశ్వరరావు**
పి. ఆర్. ఓ.

**సమన్వయ సంపాదకులు**
**సంగెవేని రవీంద్ర**

**సంపాదక సలహాదారులు**
**ఏ. మల్లికార్జునరెడ్డి**

**సహ సంపాదకులు**
**డా॥ పాము మనోహర్**


## ఒక మాట

**మహాసభ సభ్యులకు, శ్రేయోభిలాషులందరికీ నమస్కారం...!**

సంస్థలైనా, సర్కార్లైనా ప్రజాభిమానం పొందే కార్యక్రమాలు నిర్వహిస్తేనే గౌరవాన్ని పొందుతాయి. ఆంధ్రమహాసభలో అధికారం చేపట్టిన నుండి మేం అదే దిశగా ఆలోచిస్తూ కార్యక్రమాల్ని రూపొందించేందుకు కృషి చేస్తున్నాం. మాకు అందుతున్న మీ సహాయసహకారాల్ని కూడా మేం పరిగణలోకి తీసుకుంటున్నాం.

20 ఎప్రిల్ నాడు నిర్వహించిన విహారయాత్రకు మీరు స్పందించిన తీరు మాకు ఎంతో ఆనందాన్ని కలిగించింది. ప్రతి సభ్యుడ్ని ప్రతి కార్యక్రమంలో పాల్గొనేలా చేయాలన్నదే మా లక్ష్యం. విహారయాత్రలో పాల్గొన్న వారంతా పూర్తి సంతృప్తి చెందారని మేం భావిస్తున్నాం. ఇంత ఘనంగా విహారయాత్రను చేపట్టిన మహిళాశాఖ వారికి, కార్యవర్గానికి, సహకరించిన ధర్మకర్తల మండలికి ధన్యవాదములు.

దర్పణం కోసం మీరు చూపిస్తున్న తపన మా ప్రయత్నం విజయవంతం అయిందనే నమ్మకాన్ని కలిగిస్తోంది. కొందరికి సరైన సమయంలో అందడం లేదని తెలుస్తోంది. ఈ అంశం పై సరైన చర్యలు తీసుకొని మీకు సమయానికి అందేట్లుగా చేస్తాం. సాహిత్యాసక్తి, భాషాభిమానం ఉన్న సభ్యులు దర్పణం కోసం రచనలు పంపాలని కోరుతున్నాం.

మహాసభ సర్వతోముఖాభివృద్ధి కోసం మాట ఇచ్చినట్లుగానే వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారితో కొన్ని సబ్‌కమిటీలను ఏర్పాటు చేశాం. సభలోపల జరుగుతున్న పరిపాలనశాఖ (Administration) పనిలో పారదర్శికతను పెంచేందుకు Attendance Punching Machine అమర్చ బడినది. మరియు అందరి పనులు మీద నిఘా పెట్టేందుకు సి.సి. కెమారాలు కూడా అమర్చ బడుచున్నవి. సభలో Efficiency పెంచేందుకు పాత ఉద్యోగుల స్థలములో కొత్త ఉద్యోగులను నియమించేందుకు (Recruit) కూడా సన్నాహాలు జరుగుచున్నవి.

మీ అందరితో సమావేశమై ముందు కాలానికి మీ సలహాలు మరియు సభా భవన లీకేజీల మరమ్మత్తుల గురించి నిర్ణయము తీసుకోవడానికి ఒక EGM జులై నెలలో పెట్టుచున్నాము.

చివరగా, మా కార్యవర్గం తరపున ఇచ్చిన ప్రతిమాటను నిలుపుకునేందుకే మేం ప్రయత్నిస్తున్నాం. మీ సహాయ సహకారాల్ని ఆశిస్తున్నాం. స్నేహహస్తాన్ని అందించండి..! మహాసభ గౌరవాన్ని పెంచే ప్రయత్నంలో సహకరించండి..!

ధన్యవాదములతో...

Sudhakar Sunku

**సంకు సుధాకర్**
అధ్యక్షులు

## పాఠక దర్పణం

గెలిస్తే ప్రపంచం గుర్తిస్తుంది
ఒడితే ప్రపంచమంటే తెలుస్తుంది

### అభినందనలు

మార్చ్‌లో కార్యవర్గం ఏర్పాటు.. 15 రోజుల్లోనే దర్పణం విడుదల.. వెనువెంటనే వేయి మందితో అద్భుతమైన విహార యాత్ర నిర్వహించడం.. ఇవన్నీ సాధ్యం చేసిన మీకు అభినందనలు. విహారయాత్రలో మీ కార్యవర్గ సభ్యులు చూపించిన ఐక్యత, అంకితభావం చూస్తుంటే ముచ్చటేసింది. ఒక సరికొత్త వాతావరణం మాకు కనిపించింది. ఆంధ్రమహాసభను తెలుగువారి మాతృసంస్థగా చెబుతుంటారు. కానీ కొంత కాలంగా మహాసభ అంటే కలహాల కాపురంగా పేరుపొందింది. కానీ, మళ్ళీ మహాసభకు మంచిరోజులు వచ్చాయనిపిస్తోంది.

దర్పణం కూడా చాలా చక్కగా తీర్చిదిద్దుతున్నారు. ఇలాగే మీరు వైవిధ్యభరితమైన కార్యక్రమాలు నిర్వహిస్తూ. మహాసభకు పునర్వైభవాన్ని తీసుకురావాలని కోరుతున్నాం.

- గూడ రవి

### గ్రేట్!

మీ కార్యవర్గం అధికారం చేపట్టినాక నాకు తెలిసి మూడు కార్యక్రమాలు నిర్వహించారు. ఉగాది వేడుకలు, నవగ్రహ ప్రతిష్టాపన, విహార యాత్ర.. ఈ మూడు కార్యక్రమాలు కూడా ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో జరగడం విశేషం. కానీ రెండు నెలల్లోనే మహాసభ ఆత్మీయ సంగమంగా మారిపోవడం ఆశ్చర్యకరం.

అధ్యక్షులు, ప్రధానకార్యదర్శి, ఉపాధ్యక్షులు, సభ్యుల మధ్య మంచి అవగాహనా ఉన్నట్లు మాకు అనిపించింది. మీరు ఇలాగే వివాదాలకు లోనుకాకుండా, సమరసభావంతో మహాసభను ప్రగతిపథంలో నడిపించాలనీ కోరుతున్నాం. అన్నింటికంటే దర్పణం తీర్చిదిద్దుతున్న తీరు గ్రేట్! మంచి సాహితీపత్రికగా రూపొందిస్తే ఇంకా బాగుంటుందని మనవి.

- ఆడెపు శ్రీహరి

### చాలా నచ్చింది

వేయి మందితో విహార యాత్ర నిర్వహించిన తీరు అబ్బురపరిచింది. పదిమందితో కార్యక్రమం చేయడమే ఎంతో ఇబ్బందికరంగా మారిన రోజుల్లో వేయిమందితో.. అందులో మహిళలు, పిల్లలు, వృద్ధులతో ముంబై బయట ఒక రిసార్టులో విహారయాత్ర నిర్వహించడం మామూలు విషయం కాదు. అదికూడా ఎంతో క్రమశిక్షణతో, సమన్వయంతో, అందరికీ ఆమోదయోగ్యంగా నిర్వహించడం అంటే కత్తిమీద సాము లాంటిదే.. మీ కార్యవర్గం చూపిస్తున్న కమిట్‌మెంట్, అభిమానం మెచ్చుకోదగ్గట్లుగా ఉన్నాయి. ప్లీజ్! కీపిట్ అప్..!


అయితే, విహారయాత్రకు ఎన్నుకున్న స్థలం సభ్యుల సంఖ్యతో పోలిస్తే కాస్త చిన్నగా అనిపించింది.. బట్..! అదేమంత అభ్యంతరకరం ఏం కాదు. సభ్యుల పట్ల మీ కార్యవర్గం చూపించిన అభిమానం చాలా నచ్చింది.

- చాట్ల రమేశ్

### దర్పణం కు జేజేలు

పేరుకు సమాచార పత్రికే అయినప్పటికీ వివిధ అంశాలను పొందుపరుస్తున్న తీరు చాలా బాగుంది. దర్పణం మహాసభ కార్యక్రమాల దర్పణంగానే కాకుండా, ముంబయి తెలుగు సాహితీపత్రికగా కూడా అలరిస్తోంది. ఎప్రిల్ సంచికలో ఎన్నికల్లో పాల్గొన్న అభ్యర్థులతో సమావేశం నిర్వహించడం ఒక అద్భుతమైన కాన్సెప్ట్ అని నేను అనుకుంటున్నాను. గతంలో ఇలాంటి ప్రయోగం చేసినట్టుగా నాకైతే తెలియదు. సుధాకర్ గారికి, యాపురం గారికి, అనుమల్లగారికి, కార్యవర్గానికి జేజేలు. ఆంధ్రమహాసభ అంటే తెలుగు సంస్థల మాతృసంస్థగా చెప్పుకుంటారు. అందుకే వివిధ సంఘాలు నిర్వహించే కొన్ని మంచి కార్యక్రమాల వివరాలను ఫోటోలతో సహా ప్రచురిస్తే ముంబయి తెలుగు సంస్థల మధ్య సమన్వయం కుదిర్చినవారవుతారు. ఇది నా సూచన మాత్రమే..!

- శ్రీమతి బండి రూప లింబగిరి





www.bamsg.org
mahasabha@gmail.com
Tel.: 022-4144377-88, Tel. Fax: 022-24119832

యాపు 'రాంశం'

# పదండి ముందుకు..!



**యాపురం వెంకటేశ్వర్**
ప్రధాన కార్యదర్శి.

**ము**ంబయిలో తెలుగు వారు అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉన్నారు. ఒకప్పుడు వలస జీవులే అయినా ప్రస్తుతం మాత్రం తెలుగు మరాఠీల మధ్య అనుసంధాన కర్తలుగా ఎదిగి రెండు సంస్కృతుల, భాషల ఔన్నత్యం కోసం నిరంతరం పాటుపడుతున్నారు. అయితే, తెలుగు వారు వెనకబడి ఉన్న రంగాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు రాజకీయ, క్రీడా, పరిపాలనా శాఖ లాంటి వారిలో తెలుగువారు ఇంకా చెప్పుకోదగ్గ స్థాయికి ఎదగలేదని చెప్పడంలో తప్పేం లేదు.

రాజకీయం అనే అంశం మన ఆంధ్రమహాసభకు చెందినది కాదు, కనుక దాన్ని పక్కకు వదిలేద్దాం. క్రీడా రంగానికి మాత్రం ఏదో ఒకటి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆంధ్రమహాసభ అండ్ జింఖానాలో ... జింఖానా క్రీడారంగాన్ని సూచిస్తోంది. తెలుగు యువతీయువకులను క్రీడా రంగంలో ప్రోత్సహించేందుకు మనము ఇంకా ఎక్కువ చర్యలు తీసు కుందాము.




ముంబయి పరిసర ప్రాంతాల తెలుగు యువతీ యువకులు క్రీడారంగంలో ముందుకు రావాల్సిన అవస రం ఎంతో ఉంది. కానీ ఆర్థిక, సామాజిక పరిస్థితుల వల్ల కొంత, సరైన వేదిక లభించక పోవడం వల్ల మరికొంత నిర్లక్ష్యానికి గురవుతున్నారు. క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్, బాడ్మింటన్, చెస్, క్యారం లాంటి పలు క్రీడల్లో ఆసక్తి ఉన్నవారిని ప్రోత్సహించేందుకు మేం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

అయితే, తెలుగు యువత కూడా ముందుకు రావాలి. తమ ప్రతిభను కేవలం ఆంధ్రమహాసభ ఆసరాగానే కాకుండా ఇతర వేదికలపై కూడా ప్రదర్శించేందుకు చొరవ చూపాలి. పోరాటపటిమను పెంచుకోవాలి. నిరాశనిస్పృహలకు లోనుకాకుండా ఏదో ఒక ప్రయత్నం చేస్తూ ఉండాలి. ప్రయత్నిస్తే దేవుడు కూడా దిగివస్తాడు.. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే అందని అందలాలు ఏవీ ఉండవు.

అట్లాగే, ప్రభుత్వ పరిపాలనా శాఖల్లో కూడా తెలుగు వారు తక్కువగా ఉన్నారు. అంటే ఐఏఎస్, ఐపీఎస్ లాంటి అంశాలను మన తెలుగు యువత పట్టించుకోకపోవడం కొంచం ఆశ్చర్యకరమే..! డాక్టర్లుగా, ఐటీ నిపుణులుగా, మేనేజ్‌మెంట్ కోర్సుల్లో మన యువత చూపు సారిస్తోంది కానీ, ఐపీఎస్, ఐఏఎస్, ఐఆర్ఎస్ లాంటి విషయాలను దాటవేస్తోంది.

ఈ పరిస్థితి మారాలి. ఇప్పుడు ఏ రాష్ట్రంలో చూసినా ఉత్తర భారత దేశానికి చెందిన కలెక్టర్లే ఎక్కువగా ఉన్నారు. ఎందుకలా..? మన తెలుగు వారు ఎందుకు ముందుకు రాలేకపోతున్నారు..? అని ప్రశ్నించుకుంటే, తగిన ప్రోత్సాహం లభించడం లేదని సమాధానం చెప్పుకోవాల్సి వస్తుంది.

నేను తల్లిదండ్రులను కోరుకునేది ఒక్కటే.. మీరు మీ పిల్లల్ని ఈ రంగాల వైపు కూడా దృష్టి పెట్టేలా ప్రోత్సహించండి.. క్రీడా, పరిపాలనా రంగాల్లో కూడా మంచి భవిష్యత్తు ఉంది. ఇహపోతే ఈ రంగాలకు చెందిన వారు ఆంధ్రమహాసభ తరఫున ఏదైనా సహాయం ఆశిస్తే.. మేం మా ధర్మకర్తల మండలి, కార్యవర్గంతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం, కానీ ముందుగా మన యువతలో ఆయా అంశాలపై ఆసక్తి పెరగాలి. అందుకు అనువైన వాతావరణం కల్పించేలా తల్లిదండ్రులు, సంఘపెద్దలు, మేధావులు ప్రయత్నించాలి..

❁❁❁

**చితులు చల్లారిన స్మృతులు మరణించవు**



# PG
## INVESTMENT SHOP
*Professional Insurance & Investment Consultant*

**Gangadhar Pillamarapu**

Mo. 9004039150, 9322218929
E-mail : pginvestus@yahoo.com

# I Can Help You!

## ☑ Select your Long time pending issues

- ☐ Your Insurance policy Lapsed/ Surrender/ Maturity/ Loan/ any Correction
- ☐ Any Mediclaim issues Cashless/ Reimbursement/ Portability
- ☐ Insurance for Two & Four Wheeler
- ☐ Looking for New Passport or Renewal for Assistance
- ☐ Income Tax Return Employee/ Business
- ☐ New Pan Card or Correction in Pan details etc.,
- ☐ Mutual Fund Redumption/ New Investment
- ☐ Change of Name to Gazette
- ☐ Make a Senior Citizen Card
- ☐ Any Others for your requirement :

- ❖ Just Pay Rs.6405/- Health Insurance Cover Rs.7 Lacs 2A + 2C
- ❖ Compulsary deductable Rs.3 Lacs, for age upto 60 yrs.
- ❖ LIC's New Plan JEEVAN ANAND, Jindagi Ke Saath Bhi.. Jindagi Ke Baad Bhi..
- ❖ Just Pay Rs.1292/- Rs.10 Lacs PA cover & more

Advt.

సంకల్పం

# మాట నిలుపుకున్నాం..

**ధర్మకర్తల మండలి (BOT)**

## విజన్ - 2014


**ఆంధ్రమహాసభలో అధికారం కోసం కాకుండా, అభివృద్ధి కోసమే మేం కట్టుబడి ఉన్నాం. పది శాతం అధికారం అయితే, తొంభై శాతం అభివృద్ధి మా లక్ష్యమనీ భావిస్తున్నాం. ఎనభై వసంతాలు పూర్తి చేసుకున్న ఆంధ్రమహాసభను అత్యంత ఆధునికంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఆంధ్రమహాసభను కూడా మార్చుకోవాల్సిన అనివార్యత ఎంతైనా ఉంది.**

ఎన్నికల్లో గెలిచి, ఏవో కొన్ని కార్యక్రమాలు నిర్వహించి అభినందనలు పొందడమే కాకుండా, మహాసభలో చేయాల్సిన పనులు మరెన్నో ఉన్నాయి. ప్రస్తుతం మహాసభలోని గదుల పరిస్థితి చూస్తూంటే ఆవేదన కలుగుతుంది. ఎలాంటి మరమ్మత్తులకు నోచుకోకుండా.. అపరిశుభ్రంగా, కనీస సౌకర్యాలు లేకుండా ఉన్నాయి. రంగు వెలసిన గోడలు మనల్ని వెక్కిరిస్తుంటాయి.. బాత్రూంలు వికారంగా, చికాకు కలిగిస్తున్నాయి. వీటన్నింటిపై వెంటనే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

**జింఖానాలో** ఆధునిక వ్యాయామ పరికరాలు, క్రీడలను ప్రోత్సహించే విధమైన హంగులు లేవు. జింఖానా ఒక చీకటి గుహలా ఉంది. అలాగే గ్రంథాలయంలో పుస్తకాల పరిస్థితి, అక్కడి వాతావరణం అసహనాన్ని కలిగిస్తోంది. వీటన్నింటిని మార్చాల్సిన గురుతర బాధ్యత కూడా మాపై ఉంది.

మరోవైపు ...

ఆంధ్రమహాసభ **రాజ్యాంగంలో** కూడా ఎన్నో లొసుగులు ఉన్నాయి. అప్పట్లో అప్పటి అవసరాల మేరకు మేధావులు తయారు చేసిన రాజ్యాంగాన్ని ఇప్పటి అవసరాలకు, మారిన పరిస్థితులకు వీలుగా సవరించుకోవడం కూడా తప్పనిసరిగా మారింది.



ఇంకోవైపు...

మహాసభ **లీజు** వ్యవహారం కొరకరాని కొయ్యగా తయారైన విషయం మీకు తెలిసిందే.. లీజు వ్యవహారంపై మహాసభలో ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. అయినప్పటికీ లీజు వ్యవహారాన్ని ఒక కొలిక్కి తీసుకురాలేక పోయము. లీజు వ్యవహారం సానుకూలంగా పరిష్కరిస్తే ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం సులువవుతుంది.

అంతేగాక, **అన్ని గదులను**, మినీ హాలును, కాన్ఫరెన్స్ హాల్‌ను, ఆడిటోరియాన్ని పూర్తిగా రూపురేఖలు మార్చాల్సి ఉంది. ఇవన్నీ చేయటం వల్ల సభ్యులకు, వినియోగదారులకు ఆధునిక సౌకర్యాలు లభించడమే కాక, మహాసభ ఆదాయం కూడా గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి.

ప్రస్తుతం వయోవృద్ధులు మొదటి అంతస్తులో ఉన్న కార్యాలయాన్ని చేరుకోవాలంటే ఎన్నో మెట్లు ఎక్కాల్సి ఉంటుంది. గదుల్లో ఉండేవారు మూడు అంతస్తులు ఎక్కలేక ఇబ్బందులు పడుతున్నారు. అందుకే ఒక **లిఫ్ట్‌ను** ఏర్పాటు చేయాలనీ సభ్యులెందరో డిమాండ్ చేస్తున్నారు. లిఫ్ట్ ఏర్పాటు కూడా మా ప్రాధాన్యతలో ఉంది.

మహాసభను సందర్శించే వారికి కనీసం కూర్చునేందుకు కూడా సరైన సదుపాయం లేదు. టీలు, టిఫిన్‌లు కూడా లభించకపోవడం వల్ల పర్యాటకులు నిరాశకు గురవుతున్నారు. అందుకే ప్రభుత్వ అనుమతులు పొంది, అందరి సహకారంతో టెర్రస్ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేయాలనుకుంటున్నాం.

మన పూర్వీకులు ఎంతో వ్యయప్రయాసలకోర్చి మహాసభ భవనాన్ని నిర్మించారు. కొన్ని దశాబ్దాల పాటు మనమంతా ఈ భవనంలో కార్యక్రమాలు జరుపుకొని గర్వంగా అనుభూతి చెందాం. వారందరికీ మనమెంతో రుణపడి ఉన్నాం. అయితే ప్రస్తుతం భవనంలో పలు చోట్ల లీకేజులు చోటు

చేసుకున్నాయి. నిర్మాణపరమైన మరమ్మత్తులు లేక శిథిలావస్థకు చేరుకునే ప్రమాదం ఉంది.

మరి ఎలా..? ఈ పనులన్నీ చేయాలంటే కేవలం కార్యవర్గం ఒక్కటే చాలదు. తెలుగు భాషావికాసాల పరిరక్షణ కోసం కార్యక్రమాలు నిర్వహిస్తూ, తెలుగు సంస్కృతిని పెంచే కళాత్మక వేడుకల్ని ప్రదర్శిస్తూ, రోజువారి సమస్యల్ని ఎదుర్కొంటూ అభివృద్ధి పనులు సక్రమంగా నిర్వహించాలంటే కేవలం కార్యవర్గం ఒక్కటే సరిపోదు.

అందుకే, ఈ అంశాలపై సుదీర్ఘమైన అనుభవం ఉన్న నిపుణులు, సేవాతత్పరులతో కూడిన పలు సబ్‌కమిటీలు వేసి వారందరి సేవల్ని వినియోగించుకోవాలనీ ప్రకటించడం జరిగింది. కేవలం కీర్తికాంక్షతో ఈ పనులన్నీ తలమీద వేసుకొని అభివృద్ధికి ఆటంకం కలిగించడం స్వార్థమవుతుంది. అలాంటి స్వార్థానికి లోనుకాకుండా మేం మీకు ఇచ్చిన మాటని నిలబెట్టుకొని పలు సబ్‌కమిటీలను ఏర్పాటు చేశాం.

ఎంతో అంకితభావమున్న ఈ నిపుణులంతా ఆంధ్రమహాసభపై అభిమానంతో వారి వారి సేవల్ని అందించి మహాసభ ప్రగతి ప్రస్థానంలో సహదారులై, సమున్నత యజ్ఞంలో సమిధలై చరిత్రను పునర్లిఖిస్తారనీ ఆశిస్తున్నాం.

## సబ్ కమిటీల వివరాలుః

### 01.మహాసభ ఆస్తుల పురోగతి, ప్రగతి కోసం ప్రత్యేక సబ్ కమిటీః

సభ్యులుః


సంగం ఏక్‌నాథ్
ధర్మకర్తల మండలి చైర్మెన్


మంతెన రమేశ్
ధర్మకర్తల మండలి కార్యదర్శి


సంకు సుధాకర్
ఆంధ్రమహాసభ అధ్యక్షులు


యాపురం వెంకటేశ్వర్
ప్రధానకార్యదర్శి


మార్గం రాజ్‌పాల్
ధర్మకర్తల మండలి సభ్యులు


అనుమల్ల రమేశ్
పరిపాలనాశాఖ ఉపాధ్యక్షులు


యేముల జయప్రకాశ్
పారిశ్రామికవేత్త


మాదిరెడ్డి కొండారెడ్డి
ప్రముఖ భవన నిర్మాత


అయ్యోరి శంకరయ్య
కాంట్రాక్టర్


సుల్గే శ్రీనివాస్
హెరిటేజ్ భవనాల స్పెషలిస్ట్

### 02. ఆంధ్రమహాసభ రాజ్యాంగ సవరణ సబ్ కమిటీ (అమెండ్‌మెంట్స్ కమిటీ)ః

సభ్యులుః



సంగం ఏక్‌నాథ్
ధర్మకర్తల మండలి చైర్మెన్


మంతెన రమేశ్
ధర్మకర్తల మండలి కార్యదర్శి


సంకు సుధాకర్
ఆంధ్రమహాసభ అధ్యక్షులు


యాపురం వెంకటేశ్వర్
ప్రధానకార్యదర్శి


కొత్తపల్లి రమేశ్‌బాబు
ధర్మకర్తల మండలి సభ్యులు


పోతు రాజారాం
ధర్మకర్తల మండలి సభ్యులు


ఎమ్.వీ. గుప్తా
సీనియర్ సభ్యులు


గజం సుదర్శన్
సీనియర్ సభ్యులు


జిల్లా గోవర్ధన్
సీనియర్ సభ్యులు


ఓ. సుబ్రహ్మణ్యం
సీనియర్ సభ్యులు

## సభ్యులుః

### 03. లీజు వ్యవహారాల సబ్ కమిటీ


**మంతెన రమేశ్**
ధర్మకర్తల మండలి కార్యదర్శి


**సంకు సుధాకర్**
ఆంధ్రమహాసభ అధ్యక్షులు


**మార్గం రాజ్‌పాల్**
ధర్మకర్తల మండలి సభ్యులు


**పోతు రాజారాం**
ధర్మకర్తల మండలి సభ్యులు

### 04. కేటరర్, డెకొరేటర్స్‌కు చెందిన వ్యవహారాల సబ్‌కమిటీ


**మంతెన రమేశ్**
ధర్మకర్తల మండలి కార్యదర్శి


**సంకు సుధాకర్**
ఆంధ్రమహాసభ అధ్యక్షులు


**యాపురం వెంకటేశ్వర్**
ప్రధానకార్యదర్శి


**మార్గం రాజ్‌పాల్**
ధర్మకర్తల మండలి సభ్యులు


**పోతు రాజారాం**
ధర్మకర్తల మండలి సభ్యులు


**అనుమల్ల రమేశ్**
పరిపాలనాశాఖ ఉపాధ్యక్షులు

**మహాసభ వ్యవహారాలన్నీ పూర్తి పారదర్శికంగా ఉండాలనీ, తేది 21.04.2014 నాడు ధర్మకర్తల మండలి వారి ప్రత్యేక సమావేశంలో చర్చించి ఈ కమిటీలను ఏర్పాటు చేశాం. వివాదాలకు తావులేకుండా అంతా కలిసి ఆంధ్రమహాసభ సంక్షేమం కోసం పాటు పడి మహాసభను ముందుకు తీసుకు వెళ్లాలన్న మా ధ్యేయాన్ని ప్రకటిస్తూ, సుపరిపాలన అందించాన్న లక్ష్యంతో సాగుతున్న మాకు మీ అందరి అభిమానం, అభినందనలు కావాలని సవినయంగా కోరుతున్నాం..**

మహాసభ ప్రవేశద్వారాన్ని కూడా పునరుద్దరించాల్సి ఉంది. తెలుగు సంస్కృతిని ప్రతిబింబించే రీతిగా ప్రవేశద్వారాన్ని పునఃనిర్మించాలనీ తలపెట్టాం. పూర్తి పారదర్శికంగా, నిస్వార్థంగా, కేవలం మహాసభ సంక్షేమమే లక్ష్యంగా మేం ఈ పనులన్నీ చేయాలని సంకల్పించాం. ఇందులో ఎలాంటి సందేహాలకు తావులేదు.

మరో ముఖ్యమైన అంశాన్ని కూడా మేం పారదర్శికంగా మార్చాలనుకుంటున్నాం. అదే క్యాటరింగ్ వ్యవస్థ. మహాసభకు క్యాటరర్ ద్వారా ప్రధాన ఆధాయం వస్తున్న విషయం మీకు తెలిసిందే.. అయితే ఈ సారి క్యాటరర్ నియామకాన్ని పూర్తి పారదర్శికంగా ఉంచేందుకు బహిరంగ టెండర్‌లను ఆహ్వానించాం. పలు వార్తా పత్రికల్లో కూడా అడ్వర్‌టైజులు ఇచ్చాం. ఈ ప్రక్రియ అంతా తేటతెల్లంగా జరుగుతుందని మీకు హామీ ఇస్తున్నాం. ఈ అంశాలపై కార్యవర్గం, మహిళాశాఖ, ప్రముఖ సభ్యులు కూడా మాకు ఎంతో సహకారాన్ని అందిస్తున్నారు. అందరికీ ధన్యవాదములు.

ప్రస్తుత ట్రస్టీ చైర్మెన్ ఏక్‌నాథ్ సంఘం గారు తమ కున్న రాజకీయ పరిచయాలను పురస్కరించుకొని ఇప్పటికే అర్బన్ డెవలప్‌మెంట్ మినిస్ట్రీతో, బీఎమ్‌సీ అధికారులతో పలు సమావేశాలు నిర్వహించారు.

ఈ వివరాలన్నీ మీ ముందు ఉంచడానికి, కొన్ని విషయాల్లో మీ అనుమతి పొందడానికి జులైలో ఒక్క ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నాం. అందులో మీరంతా పాల్గొని మీ మీ అభిప్రాయాల్ని అందించాలనీ కోరుతున్నాం.

సదా మీ సేవలో...



**ఏక్‌నాథ్ సంఘం,**
చైర్మెన్ - ధర్మకర్తల మండలి

**మంతెన రమేశ్,**
కార్యదర్శి.- ధర్మకర్తల మండలి





# లక్ష్మి జ్వెలర్స్



# LAXMI
## JEWELLERS

2430 1744
9870377535



మా వద్ద తెలుగు వారి అన్ని రకముల వెండి,
బంగారు నగలు విశ్వాస పూర్వకముగా 916 హాల్ మార్క్
తయారు చేసి ఇవ్వబడును, తయారు నగలు దొరుకును.
90 సంవత్సరాల నుండి ప్రసిద్ధి పొందిన నమ్మకమైన
ఇల్లందుల వారి దుకాణం



Advt.

ప్రో. ఇల్లందుల సుదర్శన్

Dealers in : 916 Hall Mark Gold, Silver &
Fancy Ornaments

షాప్ నం. 4, పటేల్ మెన్షన్, ఖేడ్‌గల్లి,
సయాని రోడ్, ముంబయి – 400 025

Shop No. 4, Patel Mansion, Khedgally,
Sayani Road, Mumbai - 400 025

శ్రీ తాటికొండ మోతిరామ్ సహకారముతో

# శ్రీ నందుల రామకృష్ణ శర్మ

099490 02178
098484 12178

rknandula@gmail.com

Advt.

ముంబాయి మహానగరములో గృహ ప్రవేశ, శ్రీ సత్యనారాయణస్వామి వ్రతము,
నక్షత్ర, నవగ్రహ, జప, తర్పణ, దాన, హోమ కార్యక్రమములు, వివాహ, ఉపనయనము,
అపర కార్యక్రమములు, ఋగ్వేద, యజుర్వేధ ఆబ్దీకములు, మాసికములు,
సంవత్సరీకములు మరియు అన్ని పూజ కార్యక్రమలకు సంప్రదించ గలరు.

వివిధ దర్పణం

# ఆపాత మధురం...!



- జిల్లా గోవర్ధన్.

ముంబయి మహానగరంలో, ఆ కాలంలో మా నాన్న గారు, స్వకుల పౌరోహితం చేస్తూ బట్టల మిల్లులో ఉద్యోగం చేసేవారు. నేను ఒకటవ తరగతి నుండి నాల్గవ తరగతి వరకు మా స్వగ్రామమైన నల్గొండలోని దాచారంలో చదివాను. ఐదవ తరగతి నుండి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదివించాలనీ మా నాన్నగారు నన్ను జూన్ 1965లో ముంబయి తీసుకొచ్చి ఆంధ్రస్కూల్ లో చేర్పించారు.

ఆంధ్రస్కూల్‌లో అప్పుడు హెడ్ మిస్ట్రెస్‌గా శ్రీమతి కృష్ణవేణి శేషాచారి మేడం ఉండేవారు. ఎంతో ఆత్మీయంగా ప్రతి తరగతిలో ప్రతి విద్యార్థిని ప్రేమతో, పేరుపేరునా పలకరించి ప్రోగ్రెస్ కార్డులు చూసేవారు.

ఐదవ తరగతిలో ఉన్నప్పుడు స్కూల్ డే కార్యక్రమాల సందర్భంగా వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు, ఆటల పోటీలు జరిగాయి. అప్పట్లో నేను పాల్గొన్న వ్యాసరచన పోటీలో ప్రైమరీ సెక్షన్‌లో నాకు ప్రథమ బహుమతి లభించింది. ఆంధ్ర స్కూల్ కార్యక్రమాలు ఆ రోజుల్లో మన ఆంధ్రమహాసభ ప్రాంగణం లోనే జరుపేవారు. వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులందరిని స్కూల్‌డే రోజున సాయంత్రం 5 గంటలకు ఆంధ్రమహాసభకు చేరుకోవాలనీ రెండు రోజుల ముందే మా స్కూల్ టీచర్ శ్రీ పున్నయ్య మాస్టారు గారు చెప్పారు.

ఆ రోజు సాయంత్రం నేను మా నాన్నగారితో మొట్టమొదటిసారి ఆంధ్రమహాసభ కు (డిసెంబర్ 1965) చేరుకున్నాం. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం ముఖ్యఅతిథి చేతుల మీదుగా బహుమతులు విజేతలకు అందచేయవలిసి ఉంది. మా విజేతలను క్లాస్ టీచర్ స్టేజీ వద్దనే నిలుచోబెట్టారు.

"అయిదవ తరగతి ఎస్సే కాంపిటీషన్ ఫస్ట్ ప్రైజ్ గోస్ టు మాస్టర్ జె.గోవర్ధన్.." అని అనౌన్స్‌మెంట్ అయింది. లౌడ్ స్పీకర్‌లో ప్రప్రథమంగా నా పేరు వినడం అప్పటి అనుభూతి మాటల్లో వ్రాయలేను. మా మాస్టారు నా చేయి తట్టి స్టేజీ పైకి పంపారు. ముఖ్య అతిథి ద్వారా బహుమతి ప్రశంసా పత్రం అందుకున్న తర్వాత మా నాన్నగారు నన్ను స్టేజీ నుండి క్రిందకు దింపారు. ఆ సందర్భంగా ఆయనకు కల్గిన ఆనందం ఇప్పటికీ నా కళ్ళముందు సినిమా రీళ్ళలా కదులుతుంది.

ఉద్యోగ రీత్యా, యూనియన్ కార్యకలాపాల రీత్యా నేను ఎన్నో నగరాల్లో, ఎన్నో స్టేజీలపై కూర్చోవటం, స్పీచ్‌లు ఇవ్వటం జరిగింది. కానీ 45 సంవత్సరాల క్రితం మొట్టమొదటిసారి మన మహాసభమంటపం పై నిలుచుని తీసుకున్న బహుమతి, ప్రశంసా పత్రం ఇప్పటికీ నా పర్సనల్ ఫైల్‌లో భద్రంగా ఉంది.. అదొక మరుపురాని మధురానుభూతి.

(వ్యాసకర్త ప్రస్తుతం అసిస్టెంట్ పి.ఎఫ్, కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.)




**మనవి:** ఎనిమిది దశాబ్దాల చరిత్ర కలిగిన ఆంధ్రమహాసభతో ఎందరో సభ్యులకు ఎన్నో మధురానుభూతుల అనుబంధం పెనవేసుకొని ఉంది. అలాంటి అనుభూతుల్ని, అనుభవాల్ని మాకు రాసి పంపండి.. 'ఆపాతమధురం' శీర్షికలో ప్రచురిస్తాం.. ఆనాటి మీ సుమధుర జ్ఞాపకాలను మరోసారి నెమరువేసుకొండి.. అందరితో పంచుకొండి..!

Advt.

సహృదయ సంపన్నులు

మహోన్నత మానవత మూర్తి

మా ఆత్మబంధువు

**శ్రీ జిల్లా గోవర్ధన్** గారికి

ధర్మకర్తల మండలి చైర్మెన్ - పద్మశాలి మిత్ర మండలి

జన్మదిన

# శుభాకాంక్షలు

**25 జూన్**



**శ్రీ జిల్లా గోవర్ధన్**

**Asstt. PF Commissioner, Mumbai - III**

- కుటుంబ సభ్యులు

మిత్రబృందం

# కలుసుకుందాం రండి..!



మహారాష్ట్రలోని తెలుగు సంఘాలన్నింటికీ ఆంధ్రమహాసభ మాతృసంస్థగా వెలుగొందుతున్న విషయం విదితమే. ముంబయి పరిసర నగరాల్లో శతాధిక తెలుగు సంఘాలు తమవంతు సేవలందిస్తున్నాయి. అయితే, ఈ సంఘాలన్నింటిని ఒకే వేదికపైకి తెచ్చి పరస్పర పరిచయాలు గావించి, సంఘాల మధ్య సమన్వయం కుదిర్చాలనే బాధ్యతను ఆంధ్రమహాసభ అధ్యక్షుడిగా నేను స్వీకరించాను. ఈ బృహత్తర కార్యక్రమానికి మా ధర్మకర్తల మండలి, మా కార్యవర్గంతో పాటు మహిళాశాఖ సభ్యులు కూడా సహకరిస్తున్నారు.

అందుకే త్వరలోనే ముంబయి పరిసర నగరాల్లోని సంఘాల ప్రముఖులందరికీ మేం ఆహ్వానం పంపించనున్నాం. అందరూ ఈ మహాసమ్మేళనంలో పాల్గొని తెలుగువారి ఐక్యతను నిరూపించాలనీ కోరుతున్నాను.

చేయి చేయి కలిపితే ఒక శక్తిగా తయారవుతాం. ముంబయిలో తెలుగువారు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక వేదికపై చర్చించి వాటిని పరిష్కరించేందుకు మా వంతుగా సహకరించాలన్నదే మా అభిమతం. ఎన్నో సంఘాలు ఎంతో శక్తివంతంగా ఉంటూ పలు కార్యక్రమాల ద్వారా చైతన్యాన్ని పెంచుతున్నాయి. కొన్ని చిన్న చిన్న సంఘాలు కూడా తమదైన వీలులో కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ తగినంత గుర్తింపు లేక మిగిలిపోతున్నాయి. మన సంఘాల ప్రతినిధులు ఎంతో సేవాభావం కలిగి ఉండడమే కాక, పలు రంగాల్లో అగ్రగామిగా ఉన్నారు. మరి ఎందుకు మనం ఒకటిగా కాలేకపోతున్నాం..? ఈ ప్రశ్నకు సమాధానం వెదికేందుకే అన్ని సంఘాల వారిని ఆహ్వానించాలనీ తలపెట్టాం.

రండి..! మా పిలుపు అందగానే మీరంతా విచ్చేసి నేను, నాది, నాకు అనే భావన నుండి మేము, మనది, మనకు అనే భావనకు విస్తరించేందుకు విచ్చేసి మన ఐక్యతకు ప్రతీకగా నిలవాలనీ సవినయంగా మనవి చేస్తున్నాను. వివరాలను మీకు త్వరలోనే అందచేస్తాం.

మీ అందరికీ మరొక్కసారి సవినయ ధన్యవాదములతో...

మీ,

**సంకు సుధాకర్,**

**అధ్యక్షుడు,**

**ఆంధ్రమహాసభ.**

## నిద్ర – వేకువ

– మచ్చ ప్రభాకర్

చీకటి... కటిక చీకటి..!

నిద్ర.. మత్తు నిద్ర..!
భారీ దేహాన్ని
భుజాలపై మోసి
తొలిపొద్దు
వేకువ కోసం
యుగయుగాలుగా
అలుపెరుగని
జీవన ప్రయాణం
చేసీచేసీ అలసిపోయింది..!
ఎంత వెదికినా, శోధించినా
కనిపించని
తూర్పుజాడ ఒకవైపు
ఇక నడవలేని
కాళ్ళ దుస్థితి
మరోవైపు...
వీపుపై పెరగడమే తప్ప
తరగని దేహభారం..
అయినా తప్పని
నడక.. నడక.. నడక...
నడకలోనే చీకటి కళ్ళు
బైర్లుకమ్మాయి..
అంతే..!
ఒక్కసారి వీపుపైనున్న
భారీ దేహం దబాలున
కెవ్వుమని కుప్పకూలింది..
నిద్రమత్తు పారిపోయింది
కంటి వెలుగు విస్తరించి
వేకువ జాడ దొరికిపోయింది..!!




A.V. NAGESWARA RAO
PRO - Shriram Chits (M) Ltd.
anr28@rediffmail.com
Mob.: 9029434560 / 9833434572
మీ విశ్వసనీయమైన ఆర్థిక
నేస్తం-నేటికీ, ఏనాటికీ!
శ్రీరామ్ చిట్స్
శ్రీరామ్ చిట్స్ (మహారాష్ట్ర) లిమిటెడ్,
418-419, బెజోలా కాంప్లెక్స్ సుమన్ నగర్ ఎదురుగా,
సియోన్-ట్రాంబే రోడ్, చెంబూర్ ఈస్ట్, ముంబయి-71.
ఫోన్ : +91 22 42680800-99
Shriram Chits
Empowering People Through Prosperity
• Chit Funds
• Deposits
• Life Insurance
• General Insurance
• Personal Loans
• S.M.E. Loans
• Loans Against property
• Gold Loan
• Loan For Gold Purchase
Shriram Chits (Maharashtra) Ltd.,
418-419, Bezzola Complex,Opp. Suman Nagar,
Sion-Trombay Road,Chembur (E), Mumbai - 400 071
Tel.: 42680800 - 99 Fax: 42680822
Advt.

## మీకు తెలుసు కదా..!

**మ**హాసభ అంటే కేవలం మనోరంజక కార్యక్రమాలు, కాలక్షేపాలే కావనీ, తెలుగు సాహితీ సంస్కృతులు పరిరక్షణ కేంద్రమనీ, తెలుగు ఐక్యతకు ప్రతీక అని **మీకు తెలుసు కదా..!** అంతేకాదండీ..! ఇంకా ఉన్నాయి..

### మీ భక్తి ప్రవృత్తుల కోసం..



**మ**హాసభ ప్రాంగణంలోనే శ్రీ వెంకటేశ్వర దేవాలయం ఉంది. నిత్యపూజలతో కళకళలాడే ఆ స్వామివారిని దర్శించుకుంటే ఏ ఆపదలు రావనీ, ఆపదమొక్కుల వాడి ఆశీస్సులు అందరికీ అందుతాయనీ **మీకు తెలుసు కదా..!** అయితే ఇంకేం..? రండి..! సకుటుంబ సపరివారంగా మహాసభలో కొలువై ఉన్న ఏడుకొండలవాడిని దర్శించుకుని పాపపరిహారం పొందడమే కాకుండా మోక్షమార్గాన్ని సులభతరం చేసుకొండి..!

### మీ ఆరోగ్యం కోసం..



**'ఆరోగ్యమే మహాభాగ్యం'** అన్నారు పెద్దలు..మరి ఆరోగ్యం బాగుండాలంటే దేహం చురుకుగా ఉండాలి. దేహం ఆరోగ్యవంతంగా ఉంటే ఆలోచనలు నాణ్యంగా ఉంటాయి. మంచి ఆలోచనల కోసం, గొప్ప జీవితం కోసం దేహారోగ్యం ఎంతో అవసరం. దేహారోగ్యం కోసం మహాసభలో ఉచిత యోగా క్లాసెస్‌తో పాటు జింఖానాలో వ్యాయామ పరికరాలెన్నో ఉన్నాయి. ప్రతి ఉదయం మీరు జింఖానాకు వచ్చి వ్యాయామం చేసి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఆటలు ఆడుకోవచ్చు.. ఆనందం పంచుకోవచ్చు.. ఇవన్నీ **మీకు తెలుసు కదా..!**

### మీ విజ్ఞానం కోసం..



**పుస్తకం హస్త భూషణం** అన్నారు కదండీ..! అంతేకాదు.. పుస్తకాలు లేని ఇల్లు స్మశానంతో సమానమని కూడా అన్నారు. పుస్తకం మనిషి మస్తిష్కానికి ఎరువులాంటిది. అలాంటి విజ్ఞానజ్యోతుల్ని వెలిగించి పెంచే దాదాపు 8 వేల అమూల్యమైన గ్రంథాలెన్నో ఆంధ్రమహాసభలోని శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గ్రంథాలయంలో మీ కోసం ఎదురుచూస్తున్నాయనీ **మీకు తెలుసు కదా..!**

### మీ సంస్కృతి కోసం..



**క**ళలు మన సంస్కృతికి తాళపు చెవులు. కళలు ఒక జాతికి ధృవీకరణ పత్రాలు. నాట్యం, గానం, సంగీతం, సాహిత్యం అన్నీ కూడా మనిషిలోని చీకటి తెరల్ని తొలగించి, వెలుగు కిరణాలకు స్వాగతం పలికే దీపదారులు. మహాసభలో వివిధ నాట్య రీతుల్ని నేర్పించే తరగతులు నిర్వహిస్తున్న విషయం **మీకు తెలుసు కదా..!**

వీటితోపాటు ప్రతి నెలా విజ్ఞానపరం, వినోద, ధార్మిక కార్యక్రమాలు, ఆరోగ్యశిబిరాలు, కౌన్సిలింగ్ ప్రోగ్రాములు రెగ్యులర్‌గా జరుగుతాయి. దర్పణంలో కార్యక్రమాల వివరాలు తెలుసుకొండి.. రండి..! ఆంధ్రమహాసభ మనది.. మనందరిది..! కార్యక్రమాల్ని విజయవంతం చేద్దాం..! మన స్వాభిమానాన్ని పెంచుకొందాం..!! ఇది

**మీకు తెలుసు కదా...!!**

## సభ్యులకు సవినయ విన్నపం

ఆంధ్రమహాసభ మహారాష్ట్ర తెలుగువారందరికీ ఆరాధనాకేంద్రంగా ఉన్న విషయం అందరికీ తెలిసిందే.. అంతేగాక, తెలుగు సంస్థలన్నింటికీ మాతృసంస్థగా పేరుపొందింది కూడా.. అందుకే మహాసభలో జరిగే కార్యక్రమాల గురించి కానీ, కార్యకలాపాల గురించి కానీ సభ్యులైనవారు, సభ్యులుకానీ వారు కూడా ఎంతో ఆసక్తిగా చర్చించుకుంటారు. మహాసభ తెలుగువారి మానసపుత్రిక కావున ప్రతివారికి ఈ మహాసభ పట్ల ఎంతో గౌరవాభిమానాలు ఉన్నాయి.

అయితే మహాసభ గురించి ఎవరు, ఎక్కడ మాట్లాడినా, చర్చించినా మహాసభ గౌరవప్రతిష్టలకు భంగం వాటిల్లకుండా జాగ్రత్త పడాల్సిన కర్తవ్యం అందరిపైన ఉంది.

**మా మనవి ఏమనగా...**

మహాసభ గురించి ఎవరైన సలహాలు, సూచనలు ఇవ్వాలనుకున్నా, మహాసభ గురించి అభిప్రాయాలు వెల్లడించాలనుకున్నా దయచేసి ప్రధాన కార్యదర్శిపేరు మీద నేరుగా మహాసభ కార్యాలయానికే రాతపూర్వకంగా ఇవ్వాలనీ, వీధుల్లో, చౌరస్తాల్లో మహాసభ గురించి అనవసరమైన అధిక ప్రసంగం చేయడం భావ్యం కాదని విన్నవించుకుంటున్నాం.

అంతేగాకుండా, సోషల్‌మీడియాల్లో అంటే వాట్సప్‌లో కానీ, మెయిల్స్‌లో కానీ, ఫేస్‌బుక్‌లాంటివాటిలో కానీ మహాసభ గురించి విమర్శనాత్మకమైన చర్చలు చేయొద్దనీ, దీనివల్ల మనందరికి ప్రియమైన మహాసభను కించపరిచినట్లవుతుందని తెలియచేస్తున్నాం. మీరు రాతపూర్వకంగా ఇచ్చిన వాటిపై మేం కమిటీ మీటింగ్‌లో చర్చించి అవసరమనిపిస్తే మేం తీసుకోబోయే చర్యల గురించి రాతపూర్వకంగానే తెలియచేస్తాం. ఇది అందరికీ గౌరవంగా ఉంటుందని మరొక్కసారి మనవి చేస్తున్నాం.

మహాసభలో ఎన్నో సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉంది. అందుకోసం అధికారికంగా మేం ప్రయత్నిస్తాం. మీ సలహాలు, అభిప్రాయాలు మాకు ఎంతో అమూల్యం. వాటిని బహిరంగంగా చర్చించి సొంతకీర్తికోసమో, చవక ప్రచారం కోసమో వినియోగించకుండా నేరుగా మహాసభనే సంప్రదించాలనీ కోరుతూ..

మా మనవిని మన్నించి సభ ప్రతిష్టను పెంచేందుకు సహకరిస్తారనీ ఆశిస్తున్నాం.

**సంకు సుధాకర్,**
అధ్యక్షులు

**యాపురం వేంకటేశ్వర్**
ప్రధాన కార్యదర్శి

మహాసభ ముఖపత్రిక దర్పణంను ప్రతినెలా మీకు రెగ్యు లర్‌గా అందించేందుకు మేం కట్టుబడి ఉన్నాం. సమచారంతో పాటు విలువైన సాహిత్యాన్ని అందించే విధంగా దాన్ని తీర్చిదిద్దుతున్నాం. అయితే ఇది చాలా ఖరీదైన వ్యవహారం గనక, మీరు, మీ పరిచయ స్తులు దర్పణం కోసం ప్రకటనలు ఇవ్వాలనీ మనవి చేస్తున్నాం.

దీంతో మీకు తగిన గుర్తింపు లభించడమే కాకుండా, మహాసభకు మీ వంతు సేవలందించిన వారవుతారు. అంతేగాక, ప్రకటనల్ని ఇప్పించిన వారికి దర్పణంలో రాతపూర్వకంగా కృతజ్ఞతలు కూడా తెలుపుతామని మనవి చేస్తున్నాం.

## సభ్యులకు మనవి

- మీ చిరునామాగానీ, ఫోన్ నంబర్‌గానీ మారితే వెంటనే మాకు రాసి పంపండి.
- దర్పణంలో ప్రచురణార్థం కవితలు, జోక్స్, వింతలు విశేషాలు, చిన్న చిన్న కథలు, వ్యాసాలు రాసి పంపండి. ప్రచురణకు అర్హమైన వాటిని అవసరం వస్తే చిన్నచిన్న మార్పులు చేసి ప్రచురిస్తాం.
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్యా లాంటి రంగాల్లో ఏదైన అవార్డులు, రివార్డులు పొందినట్లయితే మాకు తెలపండి. వీలైతే అందుకు సంబంధించిన ఫోటో కూడా పంపండి. ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమనీ హామీ పత్రం జతచేయండి.
- ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. వాదోపవాదాలకు తావులేదు.
- పెళ్ళి రోజులు, పుట్టిన రోజుల గురించి ముందుగా తెలపండి..ఉచితంగా ప్రచురిస్తాం.
- సభ్యులకు చెందిన సంతాప వార్తలు కూడా ప్రచురిస్తాం.

***ఈ దర్పణం ఆంధ్రమహాసభ సభ్యుల మనోదర్పణానికి దర్పణం కావాలన్నదే మా ఆశయం.***

# అమ్మస్మృతిలో..

సాహితీ దర్పణం

– నడిమెట్ల యెల్లప్ప

(ఆనందభారతి)



కళ్ళు మూసినా నీవే – కళ్ళు తెరిచినా నీవే
కలలో నీవే – ప్రతి కదలికలో నీవే
ఇలలో నీవే – మా ఇలవేల్పు నీవే
అణువణువునా నీవే – ప్రతి ఆలోచనా నీవే
తనువులో నీవే – నా మనువులో నీవే
నా పంచ ప్రాణానివి – మా వంశ దీపానివి
ఉనికివి – నా ఊపిరివి
ఊరు సెలఏరువి – మన గ్రామ పొలిమేరువి
అమ్మా..!
కడుపు తీపెరిగిన దానవు నన్నిలా కడతేర్చి వెళ్ళినావు
ఎవరున్నా నాకంతా శూన్యం నీవులేని లోకమంతా అరణ్యం
ఎన్ని జన్మలెత్తాలి నీకై నేను ఏ జన్మకొస్తావు నా జననిగా
ఇప్పుడే చెప్తా ఆ బ్రహ్మకు నీవే నా అమ్మగా కావాలనీ
బతిమిలాడి ఆయనకు నా భవిష్యత్తు వివరిస్త
ఒప్పుకోకుంటే వాల్లమ్మని వేడుకుని ఒట్టేయించుకుంట..
ఓ మాతృమూర్తి..!
ఒక్కసారి నా కంట తడిచూడు .. ఆ బ్రహ్మను మెప్పించి
మళ్ళీ మా గుమ్మంలో నిలుస్తావు.. మృత్యువుతో పోరాడి
నాకు ప్రత్యక్షమవుతావు.. అక్కున చేర్చుకొని నాపక్కనే ఉంటావు
పదమ్మా.. అంటూ నీ ఎద పొదల్లో దాస్తావు
అప్పుడు యముడొచ్చినా.. ఎవర్రా నీవంటావు
వాన్నెల్ల గొట్టి నీ కంటి చూపుతో కొల్లగొట్టేస్తావు
'మృత్యుంజయి'రాలివై ముల్లోకాన వెలుస్తావు
ఒక్కసారి రావమ్మా! ఓ 'దేవకి' అమ్మా..!
ఏ దిక్కునుండి వస్తావో నే ఎదిరిచూస్తున్న
కంటిపై కునుకు లేక నీకై కాపల కాస్తున్న – నే కాపల కాస్తున్న
ఒక్కసారి కనికరించు మళ్ళీ నీ కడుపున పుడతా
'దేవకి' వి నీవు నాకై ఆ దేవున్ని వేడుకో
నా వ్యథ నీకు వివరిస్త – ఆ విధి రాత మారుస్త
బ్రహ్మకు యముడికి తగావు పెట్టించి
మన తలరాతను సైతం నేనే రాస్తా
అప్పుడు ఆ బ్రహ్మకు 'అమ్మ' ఎడబాటు వివరంగ వినిపిస్తా
కానీ, ఒక్కసారి నువు రావాలి
నువ్వే నాకు కావాలి! నువ్వే నాకు కావాలి..!!

❀❀❀

## ఒక మనవి

ఆంధ్రమహాసభ సభ్యులందరికీ సరికొత్తగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని సంకల్పించాం. కావున సభ్యులందరు ఈ క్రింద ఇచ్చిన కూపన్‌లో తమ వివరాలన్నీ స్పష్టంగా ఇంగ్లీష్ భాష లో పెద్ద అక్షరాల్లో పూర్తి చేసి పంపించాలనీ మనవి. వీలైతే ఇదే కూపన్‌ను కట్ చేసి, లేకుంటే ఈ వివరాలన్నీ తెల్లకాగితంపై వివ రంగా రాసి మహాసభ కార్యాలయానికి అందచేయాలనీ మనవి.

పేరు:--------------------------------
పుట్టిన తేది:--------రక్తపు గ్రూపు:-------------
చిరునామా:------------------------------
ఫోన్ / సెల్‌నం:-------------------------
మెయిల్:--------------------------------
పీజీ/ ఎల్‌జీ/ ఎల్ఎల్ క్రమసంఖ్య-----

**తాజా ఫోటో ఒకటి జతచేయగలరు.**



# *With best Compliments*

from



**Dyavarishetty Gangadhar**

Advt.





వ్యక్తిత్వం



# తెలుగుజాతికి వెలుగు జాడ.

- తోకల రాజేశం
09676761415

**ఏ కాలంలోనైనా సమాజాన్ని వెనక్కి నడిపించడానికి ప్రయత్నించే కొన్ని శక్తులుంటై. ఆ శక్తులకు వ్యతిరేకంగా యుద్ధస్ఫూర్తితో పనిచేసి సమాజాన్ని ముందుకు నడిపించే శక్తులూ వుంటాయి. ఇలాంటి అభ్యుదయకర శక్తుల్లో- ఆధునిక కాలానికి సంబంధించిన వరకు అత్యాధునికుడు గురజాడ.**

గురజాడ కంటే ముందే సంఘ సంస్కరణే ప్రధాన ధ్యేయంగా కందుకూరి వీరేశలింగం కార్యరంగంలోకి దిగాడు. గురజాడ కాలంలో, ఆయన సహచరుడైన గిడుగు భాషాసంస్కరణే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నాడు. ఈ ఇద్దరి లక్ష్యాల ఐక్యరూపం గురజాడ వ్యక్తిత్వంలోనూ, ఆ వ్యక్తిత్వానికి నిలువుటద్దమైన సాహిత్యంలోనూ ప్రతిఫలించింది. గురజాడ అడుగుమోపడానికి కంటే మునుపు తెలుగు సాహిత్యలోకమంతా పరాయి చీకటి కొంపలా కనిపించింది తెలుగు వాళ్ళకు. అప్పటిదాకా చీకట్లు కమ్మిన తెలుగు సాహిత్యాకాశంలో వెలుగులు వెదజల్లుకుంటూ ఉదయించిన సూర్యుడు గురజాడ అప్పారావు.

**'భాష ఎంతగా శృంఖలాబద్ధం కావాలో అంతగానూ శృంఖాలబద్ధమైపోయాక, సాహిత్యం ఎంతగా దిగజారిపోవాలో అంతగానూ దిగజారిపోయాక, భవిష్యత్తు ఎంతగా అంధకారబంధురమై పోవాలో అంతగా అంధకార బంధురమై పోయాక పుట్టుక వచ్చాడీ మహాకవి...'** అన్న శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గారి మాటలు గురజాడ పోషించిన చారిత్రక పాత్రను గుర్తుచేస్తాయి. **' ఏ కవి యొక్క అవిర్భావం వల్ల ఈ ప్రపంచం ఇంకో అడుగు ముందుకు వేసిందో ఆ కవే మహాకవి...'** అన్న శ్రీశ్రీ మాటలను ప్రమాణంగా తీసుకున్నట్లయితే గురజాడ తెలుగు సాహిత్య చరిత్రలోనే మొట్టమొదటి మహాకవి అవుతాడు.

గురజాడ ఎంత గొప్పవాడైన సంగతీ, ఎందుకు గొప్పవాడైన సంగతీ అర్థం కావాలంటే ఆనాటి సాంఘిక పరిస్థితులు తప్పకుండా తెలిసి వుండాలి. అప్పుడే కచ్చితంగా తెలుగు సాహిత్యంలో ఆయన స్థానమూ, విలువా అర్థమవుతాయి. ఆంగ్లేయుల పాలన కింద మగ్గుతున్న గురజాడ కాలంలో (19 వ శతాబ్దపు ఉత్తరార్థమూ, 20వ శతాబ్దపు మొదటి దశాబ్దమూ) అవిద్య, వేశ్యాలోలత్వం, స్త్రీ హింస, కుల వర్గ వ్యవస్థల దాష్టీకం, కన్యాశుల్కం, మొదలైన సాంఘిక సమస్యలూ, దురాచారాలు వల్ల సమాజం తిరోగమన మార్గంలో ప్రయాణం చేస్తుండేది. ఆ నాటికే తనకు గల ఆంగ్ల విద్యా ప్రభావం వల్ల, ఆ భాషా సాహిత్య సంపర్కం వల్ల, ఆంగ్లేయులతో ఏర్పడిన పరిచయాల వల్ల, తనకు ఉద్యోగమిచ్చిన ఆనంద గజపతి రాజాస్థానంలోని డిబేటింగ్ క్లబ్బుతో గల అనుబంధం వల్ల కలిగిన సంస్కారంతో సమాజాన్ని పరిశీలించిన గురజాడకు ఇదో చీకటి యుగంగా కనిపించింది.


ఈ చీకటిని కడిగి పారేయటానికి, ప్రజల్లో సాంస్కృతిక చైతన్యాన్ని కల్గించడానికి కంటే మించిన మార్గం మరొకటి లేదని నమ్మిన గురజాడ అందుకోసం సాహిత్యాన్ని తన ప్రధాన కార్యరంగంగా ఎంచుకున్నాడు. ఆ సాహిత్యం ప్రజల మీద ప్రభావం కల్గించాలంటే ముందుగా అది ప్రజల నిత్యవ్యవహారిక భాషలోనే వెలువడాలన్న అతి ముఖ్యమైన సంగతిని గుర్తించి ఆ దిశలోనే రచనలు చేశారు. భారతదేశంలోనే ప్రజల నిత్యవ్యవహారిక భాషలో ప్రజాసమస్యల్ని చిత్రించిన మొట్టమొదటి కవిగా గురజాడ చరిత్ర సృష్టించాడు. ఆయన గుర్తింపుకూ, ఆధిక్యానికి ప్రధాన కారణం ఆయనలో సర్వ సమగ్రంగా వికసించిన ఆధునికత.

ఏ రకంగా చూసినా తెలుగు సాహిత్యంలో ఆధునికతకు ఆద్యుడు గురజాడనే.. గ్రాంథిక భాష రాజ్యమేలుతున్న తరుణంలో వ్యవహారిక భాషకు పట్టం గట్టడం, దేవళ్ళపైనా, రాజుల పైనా కావ్యాలు వెలుస్తున్న కాలంలో మానవునికి కావ్యగౌరవాన్నివ్వటం, గణబద్ధ ఛందస్సుల స్థానంలో, మాత్రా ఛందస్సు (ముత్యాల సరాలు) ను ప్రవేశపెట్టడం గురజాడలోని ఆధునికతను పట్టి చూపే అంశాలు. ఈ ఆధునికత చాలా

సందర్భాలలో అతని ముందుచూపుగా కూడా అవతారం మార్చుకొని కనబడుతుంది. గురజాడ విషయంలో అతని ముందుచూపూ, ఆధునికతా ఒక్కటే.. గురజాడ రచనలు చదివిన వాళ్ళకు అతని ముందుచూపు చూస్తే దిమ్మదిరిగిపోతుంది. వందేళ్ళ కిందటనే స్త్రీలకు ఆయుధాలివ్వాలని చెప్పటంలోనైనా, మాండలిక భాషలో రచనలు చేయటమైనా, 'మగడు వేల్పన పాతమాట( అని కొట్టిపారేయటమైనా, 'మంచియన్నది మాల అయితే మాల నేనగుదున్' అని విశాల హృదయంతో ప్రకటించినా అది గురజాడ ఒక్కరికే సాధ్యమైన విషయం.

**'గురజాడది ఎంత ముందుచూపు అంటే, మొత్తం ఒక చారిత్రక యుగాన్ని దాటి ముందుకు చూడగలిగిన వాడు ఆయన..'** అంటూ రారా గారు గురజాడని కొనియాడారు. గురజాడ తన అనేక రచనల ద్వారా అనేక సమస్యలను చర్చించినప్పటికీ ప్రధానంగా రెండు లక్ష్యాలను ఆయనలో గమనించవచ్చు. ఒకటి– మాట్లాడే భాషను తన రచనల్లో విరివిగా ఉపయోగించడం ద్వారా రచనా భాషను సంస్కరించటం, రెండు– స్త్రీల పరిస్థితులను మెరుగు పరచటం.


ప్రకృతి సౌందర్యాన్నో, భౌగోళిక స్వరూపాన్నో దేశంగా భావించి అల్పసంతోషాన్ని అనుభవిస్తున్న వాళ్ళను తట్టిలేపుతున్నట్టుగా, భారతదేశంలోనే ఇంకే కవి చెప్పని విధంగా, మొట్టమొదటిసారిగా, **'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్..'** అని స్పష్టం చేసిన మహాకవి గురజాడ. అంతేకాకుండా ఇంకో అడుగు ముందుకు వేసి **'మానవుని ప్రేమించటమన్నది అతి సాధారణమైన జీవిత సూత్రం. ఇతరులను ప్రేమించటం వల్ల మానవునికి నిరవధిక ఆనందం సిద్ధిస్తుంది.'** అని ప్రేమ సిద్ధాంతాన్ని ప్రకటించాడు.



# సమైక్యరాగం

**- గాలి మురళీధర్**

సాహితీ దర్పణం



**ఎక్కడెక్కడి వారమో**
**ఒక్క ఊరి వారైనం**
**బతుకు పోరు బాటలో**
**వలస జీవులైనం..**
**ఎన్నెన్నో కులాలైన**
**అమ్మ భాష ఒక్కటే..**
**అమ్మభాష నీడలో**
**రేపటి తరాలకు**
**బాట చూపుదాం..**
**తెలుగు భాష నేర్పుదాం.**
**సాటివారికి తోడవుదాం**
**చేతనైన సాయం చేద్దాం**
**చిరుచీమల స్ఫూర్తి నుండి**
**కష్టేఫలికి సాగుదాం..**
**ఆశయం లేని అంతర్యానికి సాధనేలా?**
**సాహసం లేని గుండెకు విజయమేలా?**
**కడలి ఒక్కటే**
**కెరటాలు ఎన్నో..**
**మనసు ఒక్కటే**
**భావాలు ఎన్నో**
**గమ్యం చేరాలంటే**
**ఎన్ని దారులైతేనేం..?**
**భిన్న రుచుల పచ్చడి**
**నేర్పుతుంది ఏకత్వం**
**ఈ జయనామ వత్సరం**
**కావాలి మనకు విజయదీపం**
**విభేదాలను, వైషమ్యాలను**
**చేద్దాం రండి మనమంతా కలిసి..**
**పచ్చడి పచ్చడి..!!**

(31.03.2014 నాడు ఆంధ్రమహాసభ ఉగాది కవి సమ్మేళనం లో చదివిన కవిత.)

తాను అనుసరిస్తున్న మార్గం పట్ల సంపూర్ణ విశ్వాసంతో పాటు అది భవిష్యత్తరాల మీద వేయగలిగిన ప్రభావాన్ని కూడా అంచనా కట్టగలిగిన దార్శనికుడు గురజాడ. అందుకే **'నా ఉద్యమం ప్రజల ఉద్యమం. సంస్కారవంతుల అభిప్రాయం నాకు అండగా వుంది. దానిని ఎవరినో సంతోషపెట్టటానికైనా వదులుకోను..'** అని నిశ్చయంగా ప్రకటించగలిగాడు.

గురజాడ వాడుక భాషను రచనా భాషగా మార్చటం కోసం చాలా శ్రమపడాల్సి వచ్చింది. మిత్రుడు గిడుగుతో కలిసి ఏకంగా వాడుక భాషోద్యమాన్నే లేవదీయవలసి వచ్చింది. ఈ సందర్భంగా ఎన్నో అవమానాలతో పాటు, వ్యయప్రయాసలూ ఎదుర్కొనవలసి వచ్చింది. అప్పట్లో ఇంటర్ విద్యార్థుల పరీక్షల నేపథ్యంలో తలెత్తిన 'వచన భాషా వివాదాన్ని' పరిష్కరించటానికి క్రీ.శ 1914 లో మద్రాసు విశ్వవిద్యాలయం 'తెలుగు కంపోజిషన్ సబ్ కమిటీని' నియమించింది. గురజాడ ఒక్కడే వ్యవహారిక భాషను సమర్థిస్తే, కమిటీలోని మిగిలిన వారంతా గ్రాంథిక వాదాన్ని సమర్థించినారు. ఫలితంగా గురజాడ వాదం వీగిపోయింది. అయినప్పటికీ గ్రాంథిక వాదాన్ని తాను ఆమోదించలేనంటూ 172 పేజీల 'అసమ్మతి పత్రాన్ని' ఆయన అందచేశాడు. ఈ సందర్భంలో **'సంకెళ్ళను ప్రేమించేవాళ్ళు కృతకమైన గ్రాంథిక భాషనే ఆరాధిస్తారు గాక. నాకు మాత్రం నా మాతృభాషే జీవద్భాష..'** అని సగర్వంగా ప్రకటించినవాడు గురజాడ.

**'భాషాభివృద్ధికి తోడ్పడవలసిన శక్తిమంతులే తెలుగును నిర్లక్ష్యం చేస్తున్నారనీ'** వాపోయిన గురజాడ, 'అసమ్మతి పత్రం' లో చెప్పిన విషయాలు చదివితే ఇప్పటికీ మన కవుల్లో, విద్యాధికుల్లో చాలా మంది ఎలా వెనకబడి వున్నారోనన్న సంగతి అర్థమౌతుంది. గురజాడ ఆత్మ వాడుక భాషోద్యమంతో ముడిపడి ఉంది.


## Urgently Required

1). Computer / DTP Operator (Telugu)
Education : 12th Pass
Known about : Corel Draw, Photo Shop & Telugu Typing

2). 2 - Lady Telephone Operators (Telugu)
Education : 10the Pass
Known languages : Telugu, English, Hindi & Marathi

3). 2 - Peons (Office Boys) (Telugu)
Education : 10th Pass
Known languages : Telugu, English, Hindi & Marathi

4). 2 - Watchmans (Telugu / Non Telugu)
Education : 10th Pass

The Bombay Andhra Mahasabha & Gymkhana looking for new staff to work in Mahasabha. Any body interested candidates should contact in Mahasabha office with their Bio-data


# ఉగ్గుపాల తెలుగు ఊట

సాహితీ దర్పణం

– అంబల్ల జనార్ధన్

ఉగ్గుపాలతో నేర్పిన అమ్మభాష తెలుగు
అమ్మ జోలపాటలోని లాలించే ప్రేమ తెలుగు
బుడిబుడి నడకలతో పెంపొందించిన చెట్టు తెలుగు
పాఠశాల ఆవరణలో పుష్పించిన సుమం తెలుగు

కళాశాలలో ఉద్యోగ భాషను ఆశ్రయించినా
ఉదరపోషణకు భాషలెన్నో నేర్చినా
పంచభక్ష్యాలతో భోజనాలెన్ని చేసినా
హృదయంలో తృప్తినింపే పెరుగన్నం తెలుగు

ఆహారం భుజిస్తే ఉదరం శాంతిస్తుంది
అమ్మభాషతోనే మనకు ఆత్మానందం కలుగుతుంది
ఊర్లెన్ని తిరిగినా మన ఇంట్లోనే మనఃశాంతి
భాషలెన్ని నేర్చినా అమ్మభాషతోనే మనఃతృప్తి

గట్టి పునాదిపై నిర్మించిన భవనం అమ్మ భాష
పునాదిలేని తడకల గోడ పరభాష
ఇసుకలో నిర్మించిన భవనాలితర భాషలైతే
అవి తనలో కలుపుకుని సాగిపోయేది అమ్మభాష

ఊసులకు ఊరడింపులకు ఊతకర్ర తెలుగు
అనుబంధాల ఆప్యాయతలకు ఆత్మీయం తెలుగు
బాంధవ్య సౌభ్రాతృత్వానికి తరగని సంపద తెలుగు
మన జీవితాల్లో వెలుగు నింపేది తెలుగు

హృదయ కవాటాల నుండి వెలికి వచ్చే భావాలు
అమ్మభాషలోనే జడివానలా కురుస్తాయి
అదే పరభాషను ఆలంబనగా చేసుకుంటే
పదాల కోసం తడుముకొని తడబడక తప్పదు

ఆటుపోట్ల అలలకు అమ్మభాషయే తీరం
కష్టాల కడగండ్లను ఆర్చి తీర్చేవరం
మనభాషను కాపాడుకునే బాధ్యత మనందరిదీ
తల్లిపాల రుణం తీర్చుడం మన విధి

తోటి తెలుగు వారితో తెలుగులోనే మాట్లాడుతామనీ
తెలుగువారందరూ ప్రతిన బూని ఆచరిస్తే
ఉగ్గుపాల తెలుగు ఊట ఊరుతూనే ఉంటుంది
అమ్మభాషయే మనకు ఆలంబన అవుతుంది..

(31.03.2014 నాడు ఆంధ్రమహాసభ ఉగాది కవి సమ్మేళనం లో చదివిన కవిత.)


**'ప్రజలను ప్రేమించే వాడే ప్రజల భాషను ప్రేమిస్తాడు. మాండలీకం (ప్రజలభాష) అర్థం కాదన్నవాడు జీవితాన్ని అర్థం చేసుకోని వాడే..'** నన్న మాటలు ఆయన చిత్తశుద్ధిని నిరూపిస్తాయి.

గురజాడ రచనలన్నీ అత్యున్నత ప్రమాణాలు కలిగినవే అయినప్పటికీ 'కన్యాశుల్కం' నాటకం, దేశభక్తి గీతం ఆయన జీవితంలో అగ్రభాగాన నిలుస్తాయి. అందుకే శ్రీశ్రీ, **'యావద్భారత దేశంలోనూ శూద్రకుని మృచ్ఛకటికం తర్వాత కన్యాశుల్కం వంటి నాటకం ఇంకొకటి వెలువడలేద'** న్నాడు..

కథా రచనకు ఆద్యుడు తెలుగులో గురజాడేనన్న అభిప్రాయం నిన్న మొన్నటి దాకా వుండేది. ఆయన మొదటి కథ 'దిద్దుబాటు' 1910 జనవరి, ఫిబ్రవరి.. ఆంధ్రభారతి సంచికల్లో వచ్చింది. ఇటీవల తెలంగాణ ప్రాంతానికి చెందిన బండారు అచ్చమాంబ 1902, 1903 ప్రాంతంలో రాసిన కొన్ని కథలు దొరికాయి. వీటి మీద తీవ్రమైన పరిశోధన చేసిన కొందరు పరిశోధకులు తెలుగులో మొదటి కథారచయిత్రిగా బండారు అచ్చమాంబను ప్రకటించారు. గురజాడ కథారచనకు ఆధ్యుడుగా గుర్తింపబడనంత మాత్రాన ఆయన కీర్తికి వచ్చే నష్టమేమీ లేదు.

తన అతి తక్కువ జీవిత కాలంలోనే తన శక్తినంతా తెలుగు సమాజ సంస్కరణ కోసం, సాహిత్య సంస్కరణ కోసం దారబోసిన కారణ జన్ముడు గురజాడ. ఆయన నిజంగా తెలుగు జాతికి వెలుగు జాడ. ఆయన ఏ కాలంలోనైనా సమకాలీన కవిగానే కనబడుతాడు. వందేళ్ళ కిందట ఆయన రచనల్లోని అభిప్రాయాలు ఇప్పటికీ తాజాగా వుండటమే అందుకు కారణం. ఆయన ముందుచూపు అలాంటిది. దేవులపల్లి కృష్ణశాస్త్రి గారన్నట్టు.. **'గురజాడ 1915లో చనిపోయినా 1915 తర్వాతనే జీవించటం ప్రారంభించాడు...'**

❀❀❀




# ఉగాది మళ్ళీ వచ్చింది

- పి.భారతలక్ష్మి

మళ్ళీ వచ్చింది మరో ఉగాది
గతాన్ని మననం చేసుకుంటూ
'జయా'లను మూటగట్టుకొని
తెలుగు వెలుగులు విరజిమ్ముతూ
మళ్ళీ వచ్చింది మరో ఉగాది...

అందమైన తొలి ఉషస్సుతో
మొదలైంది మధుమాసం
కోయిల కుహుకుహూ రావాలతో,
వసంతకాల సంతకాలతో
మావి రుచుల మధురిమలతో
మల్లెల సుగంధాలతో
మళ్ళీ వచ్చింది మరో ఉగాది...

చేదు పచ్చడితో, షడ్రుచులతో
తీపి గురుతులతో, తెలుగు వెలుగులతో
వచ్చింది మళ్ళీ మరో ఉగాది...

ప్రతి ఉదయం ఉత్సాహంగా
ప్రతి హృదయం ఉత్తేజంగా
ప్రతి అనుభూతి మధురంగా
ప్రతి క్షణం కవితామయంగా
మళ్ళీ వచ్చింది మరో ఉగాది...

విరజాజుల వెన్నెలలా
గులాబీరేకులపై మంచు బిందువుల్లా
అమ్మ చల్లని వడిలా
అందమైన ఆమనిలో పూలబాటలా
వచ్చింది జయనామా
తెచ్చింది శుభాలను...
మళ్ళీ వచ్చింది మరో ఉగాది...!

(31.03.2014 నాడు ఆంధ్రమహాసభ ఉగాది కవి సమ్మేళనం లో చదివిన కవిత.)

❀❀❀

Advt.

# Hearty Congratulations

## to Newly Elected Member of Parliament



**Shri. Ashwin Shah**
Upa Vibhag Pramukh - Shivsena



**Shri. Rahul Shewale**
Member of Parliament

!! Om Shri Ganeshaya Namah !!

Since : 2005

# ART THAT WORK WONDER

Raghunath Kattekola
Sr. Visualiser



శ్రీ కట్టెకోల రఘునాథ్



శ్రీ కట్టెకోల వెంకట్రాజం సౌ॥ సత్యమ్మ



కట్టెకోల నిహాల్ కట్టెకోల వర్ధన్

Advt.

**Telugu Souvenir Designed for**

Padmashali Mitra Mandali
Jagruti Sports Club Sarvajanik Ganesh Utsav Mandal, Worli - 2011
Telugu Gangaputra Seva Sangam
Satyananda Bhakta Mandali - Prabhadevi
Jagruti Sports Club Sarvajanik Ganesh Utsav Mandal, Worli - 2012
Vivek Granthalaya
Padmashali Yuvak Sangh - Naigaum
Jagruti Sports Club Sarvajanik Ganesh Utsav Mandal, Worli - 2013
Korutla Padmashali Seva Sangam, Mumbai
Swarnandhra Cultural Association - 2014

**ఆర్. కె. గ్రాఫిక్స్**

RK Graphics

Office : 111/78, Worli, B.D.D. Block, S.S. Amrutwar Marg, Mum - 18
Resi.: Bharat Nagar, Bldg No.8, Flat No.205, Saidham Society, Mum - 18
**Email : rkattekola@gmail.com | M : 98197 41079**

RK Graphics

**All Types of DESIGNING & PRINTING**

ముంబయి నిర్మాతలు

- సంగెవేని రవీంద్ర

# రావ్‌సాహెబ్ నాగూ సయాజీ




**1695లో ముంబై వచ్చిన మొదటి తెలుగు వ్యక్తి పొట్టచేత బట్టుకొని వచ్చినప్పటికీ, తర్వాత్తర్వాత తెలుగు జాతి ముంబై నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషించింది. ఏడు దీవులుగా విస్తరించి ఉన్న ముంబయిని ఏకదీవిగా మార్చి నేటి ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దడంలో తెలుగు బిడ్డల పాత్ర ఎంతో ఉంది. నేడు ప్రపంచవ్యాప్తంగా పర్యాటకుల్ని ఆకర్షిస్తున్న చారిత్రక పురాతన భవనాలు మన తెలుగువారి చెమట చుక్కల ఫలితంగానే నిలిచి ఉన్నాయి.**

ఎందరో తెలుగు వ్యక్తులు ఈ నగర నిర్మాణంలో తమ జీవితాల్ని దారపోశారు. అందులో చెప్పుకోదగ్గ వ్యక్తి .. రావ్‌సాహెబ్ సయాజీ..!

ముంబయి నిర్మాతలుగా పేరుపొందిన తెలుగువారిలో నాగు సయాజీ మున్నూరుకాపు కులానికి చెందినవారు. నాగూ సయాజీ తండ్రి ముంబయిలో గడ్డి వ్యాపారం నిర్వహించేవారు. సహజంగానే ధనిక వర్గానికి చెందిన కుటుంబమైనప్పటికీ నాగూ సయాజీ కుటుంబ వ్యాపారంలో అంతగా ఆసక్తి చూపకుండా భవన నిర్మాణ రంగంలోకి ప్రవేశించాడు.

ఏ పని చేపట్టినా చిత్తశుద్ధితో, పూర్తి అంకిత భావంతో పూర్తి చేసే నాగూ సయాజీ అనతికాలంలోనే తన వృత్తిలో ఎంతో పేరు గడించారు. ఆయన మొదలుపెట్టిన భవన నిర్మాణాలు అనుకున్న సమయం కంటే ముందే పూర్తి కావడం, నాణ్యత పట్ల ఎన్నో జాగ్రత్తలు తీసుకోవడం, అంచనా వ్యయం కంటే తక్కువలో నిర్మాణం పనులు పూర్తి చేయడం లాంటి సుగుణాల వల్ల నాగూ సయాజీ ప్రముఖ బ్రిటిష్ అధికారుల దృష్టిని ఆకర్షించారు.



ఆయన నిర్మించిన భవనాల్లో ఓవెల్ మైదానం ఎదురుగా ఉన్న సెక్రెటేరియట్ భవనం, రాజాబాయి టవర్, హైకోర్టు భవనం ప్రముఖమైనవి. పైగా ఈ భవన నిర్మాణాలన్నింటిని ఆయన అనుకున్న కాలపరిమితి కంటే ముందే పూర్తి చేయడం తెల్లదొరలను విస్మయపరిచింది. సెక్రెటేరియట్ భవన నిర్మాణానికి అవసరమైన శ్రామికులను ఇంగ్లాండ్ నుండి రప్పించాలనీ బ్రిటిష్ అధికారులు నిర్ణయించారు. అయితే ఇక్కడి వారితోనే అధికారులు కోరుకున్న రీతిలో భవన నిర్మాణం చేస్తాననీ నాగూ సయాజీ వారితో సవాల్ విసిరి, భారతీయులతో, పైగా తెలుగువారితో భవన నిర్మాణం చేపట్టి, అతి తక్కువ వ్యవధిలో పూర్తి చేసి తెల్లవారిని తెల్లబోయేట్టు చేసిన ఘనత నాగూ సయాజీ చేజిక్కించుకున్నారు.

కర్నల్ గిల్బర్ట్ డిజైన్ చేసిన రాజాబాయి టవర్ నిర్మాణం నాగూ సయాజీకి భవన నిర్మాణ రంగంలో ఎనలేని కీర్తి ప్రతిష్టలనార్జించి పెట్టింది. 280 అడుగుల ఎత్తైన ఆ టవర్‌కు 282 మెట్లున్నాయి. వాస్తు శిల్పకళానైపుణ్యానికి ప్రతీకగా ఇప్పటికీ రాజీబాయి టవర్‌కు ప్రపంచవ్యాప్తంగా పేరుంది. 'కఠినతరమైన, శిల్పకళా పరిపూర్ణమైన రాజాబాయి టవర్ నిర్మాణంలో ఏ ఒక్క కార్మికుడు కూడా మృతిచెందకుండా పూర్తి చేయడం ఎంతో అవిశ్వసనీయమై విషయమనీ...' అప్పటి చరిత్రకారులు పేర్కొనడం తెలుగు వ్యక్తి అయిన నాగూ సయాజీకి ఎంతో గర్వకారణమే కాకుండా తెలుగు వారందరూ తరతరాల వరకు తలెత్తుకొని నిలిచే అంశం.

ముంబయి పోర్టులో అత్యంత ప్రమాదకరమైన కట్టడాలతో పాటు, మజ్‌గావ్‌లోని రిజర్వాయర్ పనులు కూడా నాగూ సయాజీ

అధ్వర్యంలోనే పూర్తయ్యాయి. తనతో పాటు పలు తెలుగు వ్యక్తులను ఈ రంగంలోకి తీసుకువచ్చి, వారికి కూడా ఎన్నో అవకాశాలను కల్పించిన విశాల హృదయుడు నాగూ సయాజీ..

నిర్మాణ రంగంతో పాటు పలు సామాజిక కార్యక్రమాల్లో కూడా ఆయన తన వంతు పాత్ర పోషించారు. మహాత్మా జ్యోతీబా ఫులే చేపట్టిన సామాజిక న్యాయ ప్రక్రియ కార్యక్రమాల్లో నాగూ సయాజీ పూర్తిగా సహకరించడమే కాకుండా క్రియాశీలకంగా పాల్గొని చరిత్ర పుటల్ని అలంకరించారు.. నాగూ సయాజీ బహుముఖ ప్రతిభకు మెచ్చి ఆంగ్ల ప్రభుత్వం ఆయనకు 'రావ్‌బహాద్దూర్' లాంటి అత్యంత గౌరవప్రదమైన బిరుదుతో సన్మానించింది.

నగరంలో తెలుగు తనానికి, తెలుగు 'ధనాని'కి ఎంతో వన్నె తెచ్చిన నాగూ సయాజీ వృత్తాంతం మరాఠీ చరిత్ర పుటల్లో శాశ్వత స్థానం సంపాదించుకొని ముందుతరం తెలుగువారికి ఆదర్శప్రాయంగా నిలిచింది. ఆయన ఘనచరిత్రకు, ప్రస్తుత తెలుగువారి పరిస్థితికి ఎలాంటి పొంతన లేకపోవడం విచారకరమైనప్పటికీ, ఆయన అడుగుజాడలు మనకు స్ఫూర్తి కలిగిస్తూనే ఉంటాయి. నాగూ సయాజీ జూన్ 8, 1890లో తన 63వ ఏట అనారోగ్యంతో పరమపదించారు.

❀❀❀

# నాకో కల కావాలి

సాహితీ దర్పణం

– సంగెవేని రవీంద్ర

నాకిప్పుడో కల కావాలి..
నిద్రలేని రాత్రుల వారసున్ని...
నాకో కల కనాలనుంది..
ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక
అనాథ కునుకు అలా వచ్చినప్పుడు
విధ్వంసమైన జీవితాలు నన్ను ఉలిక్కిపడేలా చేస్తాయి..
పూరిగుడిసెపై ఆవరించిన పేదగాలి
రక్తంలో చేరిన దరిద్రానికి
మలాము రాయలేకపోతోంది...
జాతి యావత్తు దగాపడ్డప్పుడు
పిడికిల్లోని ఆకాంక్షలు
రెక్కలు చిరిగిన పక్షులవుతాయి...
భద్రత కరువైన జీవితాలన్నీ
ఉద్యమాల ఉద్రేకాల
గాలిపటాలై వేలాడుతున్నాయి...
కళ్ళు మూస్తే చాలు..
కుళ్ళిపోయిన ఆశలు, ఆశయాల
కంకాళాలు కలవరపెడతాయి..
గాయాల నిద్రేదో అలా అలా నన్ను
అలవోకగా తాకుతూ వెళ్ళినప్పుడు
చప్పటి స్వప్నాన్ని చప్పరిస్తాను...
బొట్టుకూడా జారని అమ్మ రొమ్ములాంటి
చేదునిజంతో రాత్రుళ్ళు రాబందులవుతాయి..
తూట్లు పడ్డ పోపుల పెట్టెలో
మా ఆవిడ ఆశల గింజెల్ని వెతుకుతూ వుంటుంది...
చీకటి వెలుగుల త్రిశంకు సందుల్లో
డిగ్రీ రెక్కలపై యువతరం వేలాడుతోంది...
చిట్లిపోయిన ఉదయాలు ప్రతినిత్యం
రక్తసిక్తాల అక్షరపత్రాల్ని ప్రసవిస్తున్నాయి...
వాగ్దానాల కంపులో నగ్నమయ్యే నాయకులు
ఓటు కొనలకు జీవితాల్ని పణంగా పెట్టిన జనాలు...
సోలి అంగాల్లాంటి చేవలేని చట్టాలు...
మెల్లిమెల్లిగా చైతన్యానికి చెదలు పట్టిస్తున్నాయి..
ఇప్పుడు మనిషంటే ఓ ఆధార్ కార్డు...
సర్కారీ గోదాంలో దుమ్ముపట్టిన ఒక ఫైలు..
వడ్డీలను మోస్తున్న ఓ ప్రామిసరీ నోటు..
ఎప్పటికీ తెల్లారని ఓ మిడ్‌నైటు..
అయినా నాకో కల కావాలి...
పొద్దుపొడుపుకు కాంతి దీపం చూపించే
ఒక కల కనాలనుంది..
కన్నీళ్ళకు రంగులద్దే
కమ్మని లోకాన్ని నిర్మించాలనుంది..

(31.03.2014 నాడు ఆంధ్రమహాసభ ఉగాది కవి సమ్మేళనం లో చదివిన కవిత.

❀❀❀

LIC
LIFE INSURANCE CORPORATION OF INDIA

Shankar R. Chenna
9869279272 / 2437 3312



# Revan Investment

## Special plans for Ladies

**OUR SERVICE RENDER**

- Premium Collection
- Claim Settlement
- Loans to Policy Holders
- Alternation in Policy & transfer
- Nomination Assignment
- All Services at Doorstep

- Life Insurance Corporation of India
- Mutual Funds
- Mediclaim Insurance
- House Holders Insurance
- Shopkeepers Insurance
- Standard Fire Insurance
- Burglary Insurance
- Personal Accident Policy
- Overseas Mediclaim Insurance
- Office Umbrella Policy
- IT Returns & PANCard
- NRI Insurance & HOME LOANS

**: RESIDENCE :**
9/43, Madhusudan Chawl, Khedgully, Sayani Road, Mumbai - 400 025.

**C/o Off.: Vijay Tailors :** B.D.D. Chawl No.43, Shop No.8,
Worli, Mumbai - 400 018. **Tel.:** 2494 6123

Advt.

# జరిగిన కార్యక్రమాల దర్పణం

తేది
20-04-2014
ఆదివారం,
కృష్ణ రిసార్ట్
"విహారయాత్ర"




గత కొంత కాలంగా స్తబ్ధుగా ఉన్న ఆంధ్రమహాసభలో మళ్ళీ కార్యక్రమాల వెల్లువ ఆరంభం కావడం వల్ల సభ్యులతో పాటు ముంబయి తెలుగు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొత్త కార్యవర్గం అధికారం చెపట్టిన తర్వాత తక్కువ వ్యవధిలోనే వరుస కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఆంధ్రమహాసభ మళ్ళీ పునర్వైభవాన్ని సంతరించుకుంటోంది.

ఇదే కోవలో ఆదివారం తేది 20ఏప్రిల్ 2014 నాడు ఆంధ్రమహాసభకు చెందిన మహిళాశాఖ అధ్వర్యంలో నిర్వహిఎంచిన విహార యాత్రలో దాదాపు వేయి మంది తెలుగు ప్రజలు సకుటుంబ సమేతంగా పాల్గొన్నారు. భయందర్‌లోని కృష్ణా రిసార్ట్‌లో ఏర్పాటు చేసిన ఈ విహార యాత్ర కోసం 19 బస్సులను ఏర్పాటు చేశారు. ముంబయిలోని అన్ని ప్రాంతాలకు చెందిన తెలుగు వారు ఈ విహార యాత్రలో పాల్గొని విజయవంతం చేశారు.

ముంబయిలో వివిధ ప్రాంతాల్లో ఉంటున్న సభ్యులకు అనుకూలంగా ఉండాలనీ బస్సులను వర్లీ, ఖేడ్‌గల్లీ, లోయర్‌పరేల్, సయాన్, నవీ ముంబయిలో ఏర్పాటుచేశారు. కమిటీ వారు ఎంతో బాధ్యతాయుతంగా సభ్యులంతా బస్సుల్లో చేరుకునేలా వ్యవహరించారు. ఒక్కో బస్సును ఒక్కో కార్యవర్గ సభ్యుడు పూర్తి బాధ్యతవహించి యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకున్నారు.




కృష్ణా రిసార్టుకు అధ్యక్షులు సంకు సుధాకర్ ముందుగానే చేరుకుని అక్కడి ఏర్పాట్లన్నీ చక్కగా పర్యవేక్షించారు. పరిపాలనా విభాగ సంయుక్త కార్యధర్శి యెలిగేటి రాజ్‌కుమార్, తాటికొండ మోతిరామ్ స్వల్పహారం నుండి భోజన వ్యవస్తలను పరివేక్షించారు.

తొలుత సభ్యులందరికీ పరిపాలనాశాఖ ఉపాధ్యక్షులు అనుమల్ల రమేశ్ స్వాగతం పలుకుతూ, భారీ సంఖ్యలో సభ్యులు, శ్రేయోభిలాషులు ఈ విహారయాత్రలో పాల్గొన్నందుకు ధన్యవాదములు తెలిపారు.

ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ అంతా తానై ప్రతి ఒక్కరు ఉత్సాహంగా గడిపేందుకు అవసరమైన ఏర్పాట్లన్ని ఆయన నిర్వహించారు. కటుకం గణేష్, డా॥ గుజ్జేటి గంగాధర్, రాంపెల్లి జ్ఞానేశ్వర్, సిరిమల్లె శ్రీనివాస్ బస్సులన్నీ సమయానికి రిసార్టుకు చేరుకునేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నారు.

ఉదయం 10 గంటల నుండి కృష్ణా రిసార్ట్ ఆంధ్రమహాసభ బ్యానర్లతో, సభ్యుల కేరింతలతో, ఆటపాటలతో మార్మోగిపోయింది. రిసార్ట్‌కు చేరుకున్న సభ్యులందరికీ ఆరు రుచికరమైన పదార్థాలతో బ్రేక్‌ఫాస్ట్ ఏర్పాటుచేశారు.

మహిళాశాఖ అధ్యక్షురాలు పి.భారతలక్ష్మి సభికులందరికీ స్వాగతం పలికి రోజంతా నిర్వహించబోయే కార్యక్రమాల్ని వెల్లడించారు.





యాత్రికులంతా బ్రేక్‌ఫాస్ట్ ముగించుకొని అక్కడే ఉన్న రెండు ఈతకొలనుల్లో పిల్లా పాపలతో కేరింతలు కొడుతూ ఆడుకున్నారు.

దాదాపు ఒంటిగంట వరకు సుమధుర సంగీత ధ్వనుల మధ్య పిల్లలు, మహిళలు, యువకులు చివరకు వృద్ధులు కూడా ఉత్సాహంతో గెంతులు వేసి ఆనందించారు. చిటపట చినుకుల మధ్య రేన్ డ్యాన్స్ చేసి రోజువారి చికాకుల్ని మరిచిపోయారు. పగలు కమ్మటి భోజనాన్ని వడ్డించారు.

ఆ తర్వాత మహిళాశాఖ వారు నిర్వహించిన ఫోర్‌సైడ్, కపుల్స్ కంపీటీషన్, హౌజీ లాంటి పలు ఆటల్లో సభ్యులంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీరామ్ చిట్స్‌కు చెందిన నాగేశ్వరరావు తోల్ మోల్ కే బోల్ నిర్వహించి గెలిచిన వారందరికీ బహుమతులు అందించారు. వివిధ పోటీల్లో గెలిచిన విజేతలందరికీ మహిళాశాఖ వారు రకరకాల కానుకల్ని బహుకరించారు.

ఈ సందర్భంగా అధ్యక్షులు సంకు సుధాకర్ మాట్లాడుతూ, దైనందిన జీవితంలో వినోదానికి తావులేకుండా పోతోందనీ, ప్రజలు నిత్యం ఎంతో ఒత్తిడికి లోనవుతూ మానసిక ప్రశాంతతను కోల్పోతున్నారనీ, అందుకే విహారయాత్ర పేరుతో ఒక రోజు చీకూచింతలకు దూరంగా ఉండి ఆనందించాలనే లక్ష్యంతో ఈ విహారయాత్ర ఏర్పాటు చేశామనీ, సభ్యులకు నాణ్యమైన కార్యక్రమాలు అందించడంతో పాటు తెలుగు ఐక్యతను పెంపొందించే దిశగా ప్రయత్నిస్తామనీ, ఆంధ్రమహాసభ నిర్వహించే ప్రతికార్యక్రమంలో తెలుగువారు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ మాట్లాడుతూ, మహాసభ విహార యాత్రలతో పాటు తెలుగు భాషాసంస్కృతుల పరిరక్షణ కోసం పాటుపడుతుందనీ, ధర్మకర్తల, కార్యవర్గ, మహిళాశాఖ సభ్యుల సహకారంతో మరెన్నో కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు వేస్తున్నామనీ తెలిపారు.

ఈ విహార యాత్రలో ఆంధ్రమహాసభ ధర్మకర్తల మండలి చైర్మెన్ ఏక్‌నాథ్ సంగం, కార్యదర్శి మంతెన రమేశ్, సభ్యులు కె. రమేశ్‌బాబు, పోతు రాజారాం, అధ్యక్షులు సంకు సుధాకర్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, పరిపాలనాశాఖ ఉపాధ్యక్షులు అనుమల్ల రమేశ్, సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షులు గట్టు నర్సయ్య, సాహిత్యవిభాగ ఉపాధ్యక్షులు నడిమెట్ల యెల్లప్ప, కోశాధికారి రాపెల్లి పరమేశ్వర్, సంయుక్త కార్యదర్శులు యెలిగేటి రాజ్‌కుమార్, రాధామోహన్, వేముల మనోహర్,





పీఆర్వో ఏ.నాగేశ్వరరావు, సభ్యులు తాటికొండ మోతీరాం, డా॥ గుజ్జేటి గంగాధర్, రాంపెల్లి జ్ఞానేశ్వర్, సిరిమల్లె శ్రీనివాస్, కస్తూరి హరిప్రసాద్, తాళ్ళ నరేశ్, కటుకం గణేశ్, బడుగు విశ్వనాథ్, దర్పణం సమన్వయ సంపాదకులు సంగెవేని రవీంద్ర, కోఆప్ట్ సభ్యులు బైరం రామ్మోహన్, మహిళాశాఖ అధ్యక్షురాలు పి.భారతలక్ష్మి, కార్యదర్శి సోమల్ లత, కరుణశ్రీ, అపరాజిత, సంగెవేని విజయ, నడిమెట్ల భారతి, పిల్లమారపు పద్మ, వై.లత, ఈ.విజయలక్ష్మి తదితరులతో పాటు పలు సంఘాల ప్రముఖులెందరో పాల్గొన్నారు.

ఇదే వేదికపై ధర్మకర్తల మండలి సభ్యులు పోతు రాజారాం పుట్టిన రోజు వేడుకల్ని కూడా నిర్వహించారు. అంతేగాకుండా మెచ్చుకోదగ్గ ఏర్పాట్లు చేసిన కేటరింగ్‌వారిని, సౌండ్ సిస్టమ్ వారిని వేదికపై ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఎన్నో విశేషాలతో సాగిన ఈ విహార యాత్ర సభ్యులందరికీ పరిపాలనాశాఖ సంయుక్త కార్యదర్శి యెలిగేటి రాజ్‌కుమార్ వందన సమర్పణ చేశారు. చివరగా జాతీయగీతంతో విహారయాత్రకు ముగింపు పలికారు.

సాయంత్రం ఏడు గంటల తర్వాత అదే మొక్కవోని క్రమశిక్షణతో కార్యవర్గ సభ్యులంతా బస్సుల్లో యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కూర్చోబెట్టి ఆత్మీయ వీడ్కోలు పలికారు.













**చెట్లను నాటండి..!**
**పర్యావరణాన్ని రక్షించండి.. !!**

# మహిళాశాఖ ఎన్నికలు

ఆంధ్రమహాసభ మహిళాశాఖకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. మహిళాశాఖ ఏర్పాటు చేసినప్పట్నుండి ఇంతవరకు మహిళాశాఖ సభ్యులు తమదైన రీతిలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆంధ్రమహాసభ కీర్తిపుంజాలను విస్తరింపచేస్తున్నారు. ఈ ఎన్నికల్లో కూడా మహిళా శాఖ చరిత్ర సృష్టించింది. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పదవులకై నానా రకాల ప్రయత్నాలు చేస్తు, సభ్యుల్లో గందరగోళం సృష్టిస్తున్న తరుణంలో కూడా 2014 – 15 సంవత్సరానికి గానూ ఏకగ్రీవంగా మహిళాశాఖను ఎంపిక చేసుకోవడం అభినందించాల్సిన అంశం.

10.05.2014 నాడు ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ అధ్యర్యంలో జరిగిన ఎన్నికల కోసం మహిళసభ్యులు కార్యవర్గం కోసం కావల్సిన సంఖ్యలో మాత్రమే నామినేషన్‌లు వేసి పోటీ లేకుండా చేశారు. ఈ సమావేశంలో ముందుగా తాజా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి పి. భారతలక్ష్మిగారు, కార్యదర్శి శ్రీమతి సోమల్ లతగారు చేసిన సేవల్ని సభ్యులంతా కొనియాడారు. తాజా కార్యవర్గంలో అధ్యక్షురాలిగా శ్రీమతి పద్మ రాజ్‌కుమార్, కార్యదర్శిగా యాతం లత, కార్యవర్గ సభ్యులుగా తురగా జయశ్యామల, పిల్లమారపు పద్మ, పి.దమయంతిదేవి, సంగెవేని విజయ, కె.రత్నకుమారి, శ్యామల రాంమోహన్, మచ్చ సుజాత, ద్విభాష్యం గిరిజ, బెహరా లలిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ సలహాదా రులుగా పొన్నూరి భారతలక్ష్మిని ఎన్నుకున్నారు.

ఈ ఎన్నికలు ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ మరియు పరిపాలనాశాక ఉపాధ్యక్షులు అనుమల్ల రమేశ్ ఆధ్వర్యములో జరిగినాయి. మహిళాశాఖ నూతన కార్యవర్గానికి అధ్యక్షులు సంకు సుధాకర్ అభినందనలు తెలియచేశారు.

## మహిళాశాఖ నూతన కార్యవర్గం - 2014-15



మారెళ్ల పద్మ రాజ్‌కుమార్
అధ్యక్షురాలు



యాతం లత సుహాస్
కార్యదర్శి



తురగా జయశ్యామల
ఉపాధ్యక్షురాలు



పిల్లమారపు పద్మ
సంయుక్త కార్యదర్శి



పి. దమయంతిదేవి
కార్యవర్గ సభ్యురాలు



సంగెవేని విజయ
కార్యవర్గ సభ్యురాలు



మచ్చ సుజాత
కార్యవర్గ సభ్యురాలు



శ్యామల రాంమోహన్
కార్యవర్గ సభ్యురాలు



కె. రత్నకుమారి
కార్యవర్గ సభ్యురాలు



బెహరా లలిత
కార్యవర్గ సభ్యురాలు



ద్విభాష్యం గిరిజ
కో-ఆప్ట్ సభ్యురాలు



కె. ఎస్. సుజాత మూర్తి
ప్రత్యేక ఆహ్వానితురాలు



ప్రభారావు
ప్రత్యేక ఆహ్వానితురాలు



పొన్నూరి భారతలక్ష్మి
గౌరవ సలహాదారులు

## జరిగిన కార్యక్రమాల దర్పణం

**తేది 20.05.2014 మంగళవారం "మాతృదినోత్సవ" వేడుకలు**




'అమ్మ అన్నది ఒక్క కమ్మని మాట.. అది ఎన్నెన్నో తెలియని మమతల మూట..' అని పాడుకున్నా, అమ్మను మించిన దైవమున్నదా..' అన్ని ప్రశ్నించుకున్నా అది అమ్మ గొప్పతనాన్ని చెప్పేందుకే.. అమ్మ గొప్పతనాన్ని చెప్పేందు ప్రపంచ భాషలన్నీ ఏకమైనా సరిపోవు. మనిషి జీవితంలో అమ్మ పాత్రను మించిన అపూర్వమైనదేదీ ఉండదు. చెడు సంతానం ఉంటుం దేమో కానీ చెడ్డ తల్లి మాత్రం ఉండదు.

అమ్మలోని కమ్మదనాన్ని, కమ్మతనాన్ని విడమర్చి చెప్పేందుకు చేసుకునే పండగ... మాతృదినోత్సవం..! ఆంధ్రమహాసభ మహిళా శాఖ ఆధ్వర్యంలో తేది 20-05-2014 మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటల నుండి "మదర్స్ డే (మాతృ దినోత్సవ)" వేడుకలు ఘనంగ జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ డబ్బింగ్ ఆర్టిస్ట్ శ్రీమతి మహతి, డా॥ వాసవి మరియు డా॥ భాగ్యలక్ష్మి హాజరైనారు.

మహిళశాఖ కార్యదర్శి శ్రీమతి యత్తం లత వచ్చిన అతిథులకు స్వాగతం పలికారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులద్వారా జ్యోతి ప్రజ్వలన జరిపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధ్యక్షురాలు శ్రీమతి పద్మరాజ్‌కుమార్ మాతృ దినోత్సవ వేడుకల ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్య అతిథులు మరియు ఉపాధ్యక్షురాలు శ్రీమతి తురగా జయశ్యామల, గౌరవ సలహదారులు శ్రీమతి భారతలక్ష్మి, శారద వేంకటేశ్ తదితర ప్రముఖులు ప్రసంగించారు.

ప్రముఖ సినీ డబ్బింగ్ ఆర్టిస్ట్ శ్రీమతి మహతి, శ్రీమతి ద్విభాష్యం గిరిజ, సంయుక్త కార్యదర్శి శ్రీమతి పిల్లమారపు పద్మ పలు గీతాలాపనలు చేసి వచ్చిన ఆహుతులకు వీనులవిందు చేసారు. ప్రత్యేకంగా అమ్మా గురించి పాడిన పాటలు అందరిని అలరించాయి. పెద్ద సంఖ్యలో మహాసభ మహిళా సభ్యులు వచ్చి కార్యక్రమాన్ని జయప్రదం గావించారు.

ఈ కార్యక్రమానికి మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ యాపురం వేంకటేశ్వర్, అధ్యక్షురాలు శ్రీమతి పద్మ రాజ్‌కుమార్, కార్యదర్శి శ్రీమతి యత్తం లత, ఉపాధ్యక్షురాలు శ్రీమతి తురగా జయశ్యామల, సంయుక్త కార్యదర్శి శ్రీమతి పిల్లమారపు పద్మ, కార్యవర్గ సభ్యులు శ్రీమతి పి. దమయంతీ దేవి, శ్రీమతి మచ్చ సుజాత, శ్రీమతి శ్యామల రామ్‌మోహన్, శ్రీమతి కె. రత్నకుమారి, శ్రీమతి బెహరా లలిత, శ్రీమతి ద్విభాష్యం గిరిజ మరియు, గౌరవ సలహాదారులు శ్రీమతి పొన్నూరి భారతలక్ష్మి, ప్రత్యేక అహ్వానితులు శ్రీమతి కె.ఎస్. సుజాతమూర్తి మరియు జి. ప్రభారావు హాజరైనారు. సంయుక్త కార్యదర్శి శ్రీమతి పిల్లమారపు పద్మ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది



**జరిగిన కార్యక్రమాల దర్పణం**

**తేది 31.05.2014 శనివారం "మిమిక్రీ"**




నిత్యజీవితంలో నిరంతరం శ్రమిస్తూ, సంఘర్షిస్తూ, అలుపెరుగని పోరాటం చేస్తున్న సామాన్యుల కు రాన్రానూ వినోదం కరువవుతోంది. మనిషి ఒక యంత్రంగా మారిపోతున్న ప్రస్తుత తరుణంలో మహాసభ సభ్యులకు కాసింత వినోదాన్ని కల్పించాలనీ, అనుక్షణం వేధిస్తున్న భయాందోళనలకు దూరంగా బతుకులో నవ్వుల పూవులు పూయించాలనీ సంకల్పించిన కార్యవర్గం తేది 31 మే నాడు సాయంత్రం 'మిమిక్రీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. సినిమా రంగం తర్వాత వినోద కార్యక్రమాల్లో మిమిక్రీదే అగ్రస్థానం. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు వేదుల ప్రభాకర్ అలియాస్ మిమిక్రీ శ్రీనివాస్ విచ్చేశారు.




జ్యోతి ప్రజ్వలనాంతరం ప్రధానకార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ సభకు స్వాగతం పలికారు. తరువాత సాంస్కృతిక విభాగ ఉపాధ్యక్షులు గట్టు నర్సయ్య నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సభకు పరిచయం చేశారు. తదనంతరం అధ్యక్షులు సంకు సుధాకర్ మాట్లాడుతూ, మహాసభ వికాసానికై పలు చర్యలు చేపడుతున్నామనీ, దాంతోపాటే ప్రతినెల సభికుల కోసం ఒక కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామనీ, సభ పురోగతే మా లక్ష్యమనీ ప్రకటించారు.

ఈ సందర్భంగా శ్రీకాకులం నుండి విచ్చేసిన గాయకులు నిర్వహించిన సంగీత విభావరి సభికుల్ని ఆకట్టుకుంది. మిమిక్రీ శ్రీనివాస్ తన మాట్లాడేబొమ్మతో చేసిన విన్యాసాలు ప్రేక్షకుల్ని కడుపుబ్బ నవ్వించాయి. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి కార్యదర్శి మంతెన రమేశ్, పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు అనుమల్ల రమేశ్, సాహిత్యవిభాగ ఉపాధ్యక్షులు నడిమెట్ల యెల్లప్ప, సాంస్కృతిక శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి రాధామోహన్, పరిపాలనా శాఖ సంయుక్త కార్యదర్శి యెలిగేటి రాజ్‌కుమార్, కోశాధికారి రాపెల్లి పరమేశ్వర్, పీఆర్వో నాగేశ్వర్‌రావు, మహిళాశాఖ అధ్యక్షురాలు పద్మరాజ్‌కుమార్ లతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులు కూడ పాల్గొన్నారు.









**జరిగిన కార్యక్రమాల**

**దర్పణం**

**తేది**
**13.06.2014**
**శుక్రవారం**
**"ఎన్నీల ముచ్చట్లు"**



'**ము**ంబయిలో తెలుగు సాహిత్య పరివ్యాప్తికి మహాసభ తరఫున చేయగలిగినదంతా చేస్తామనీ, భాషా సాహితీ సంస్కృతుల విషయంలో మహాసభకు పునర్వైభవం తీసుకు వచ్చేందుకు పూర్తిస్థాయిలో ప్రయత్నిస్తామనీ..' ఆంధ్ర మహాసభ అధ్యక్షులు సంకు సుధాకర్ ప్రకటించారు.

మహాసభ అధ్వర్యంలో కొత్తగా ప్రారంభిం చిన నెలవారీ సాహితీ కార్యక్రమం ఎన్నీల ముచ్చట్లలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ మాట్లాడుతూ, ప్రతి పౌర్ణమి నాడు ముంబయి పరిసర ప్రాంతంలోని తెలుగు కవులు, రచయితలు, భాషాభిమానుల కోసం సరికొత్తగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామనీ, ప్రతి పున్నమి నాడు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేశారు.

తొలుత సాహిత్యవిభాగ ఉపాధ్యక్షులు నడిమెట్ల యెల్లప్ప సాహితీవేత్తలకు స్వాగతం పలికారు. గత కొంత కాలంగా మహాసభలో సాహిత్యకార్యక్రమాలు తగ్గిన నేపథ్యంలో ఈ సరికొత్త ఎన్నీల ముచ్చట్లును ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందనీ, అయితే ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతంగా నిర్వహించాలంటే ప్రతి ఒక్క భాషాభిమాని ఇందులో పాల్గొనాలనీ అన్నారు.



ప్రముఖ భాషావేత్త, రచయిత సాంపుతి సురేంద్రనాథ్ నిర్వహణలో సాగిన ఈ ఎన్నీల ముచ్చట్లలో పొన్నూరి భారత లక్ష్మి, గెద్దాడ విజయలక్ష్మి, కావలి రాములు, యు.కే.మేఘ, యెల్డి సుదర్శన్ పద్మశాలి, అంబల్ల జనార్ధన్, గుర్రం బాలరాజు, ఏవీ అనంతరామ్, సంగెవేని రవీంద్ర, నడిమెట్ల యెల్లప్ప తదితరులు తమ కవితల్ని వినిపించగా, పాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షులు గట్టు నర్సయ్య వెన్నెల పై ఒక పాట పాడి సభికుల్ని అలరించారు.

కవులు రచయితలతో పాటు ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ ఏక్‌నాథ్ సంగం, మహాసభ పరిపాలనాశాఖ ఉపాధ్యక్షులు అనుమల్ల రమేశ్, పరిపాలనా శాఖ సంయుక్త కార్యదర్శి యెలిగేటి రాజ్‌కుమార్, సభ్యులు బడుగు విశ్వనాథ్, రాంపెల్లి జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





**విధేయత, సంసిద్ధత మరియు పని మీద శ్రద్ధాభక్తులు**
**మీలో ఉంటే మిమ్మల్ని ఏ శక్తీ అడ్డుకోలేదు**

– స్వామి వివేకానంద

జరగబోయే కార్యక్రమాల

దర్పణం

తేది
22.06.2014
ఆదివారం
పగలు 3.00 గంటలకు
"వివాహ వేదిక"



ముంబయిలో ఆంధ్రమహాసభ తెలుగువారి స్వాభిమానానికి ప్రతీకగా ఉంటూ, తెలుగు భాషా, సాహితీ, సంస్కృతుల పరిరక్షణతో పాటు, ఈ పరాయి రాష్ట్రంలో తెలుగువారు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యల పరిష్కారానికి కూడా తనదైన శైలిలో సేవలందిస్తోంది. ముంబయిలాంటి నగరంలో తెలుగువారికి తమ సంతానం కోసం పెళ్ళిసంబంధాలు చూడడం తలకు మించిన భారమే అవుతుందిద. ఈ అంశాన్ని గుర్తించిన ఆంధ్రమహాసభ సమయానుకూలంగా వివాహవేదికలు నిర్వహించి తల్లిదండ్రులకు సంబంధాల విషయంలో సహకరిస్తూ వస్తోంది. ఇందులో భాగంగానే ఆంధ్రమహాసభ మహిళాశాఖ అధ్వర్యంలో పైనసుదహరించిన తేదినాడు వివాహవేదిక నిర్వహిస్తున్నారు. ఈ వివాహవేదికలో పెళ్ళీడుకొచ్చిన పిల్లలు గల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయాలనీ మహిళాశాఖ అధ్యక్షురాలు పద్మరాజ్‌కుమార్, కార్యదర్శి యత్తం లత విజ్ఞప్తి చేస్తున్నారు.




## శ్రద్ధాంజలి




ఆంధ్రమహాసభ జీవిత సభ్యులు, చురుకైన క్రీడాకారుడు ఊశకోల చంద్రశేకర్ ప్రమాదవశాత్తు తేది 26.05.2014 నాడు పరమపదించారు. మహాసభలో నిర్వహిస్తున్న బ్యాడ్మింటన్ ఆడేందుకు ఇంటి నుండి తన స్కూటీపై బయలుదేరిన చంద్రశేఖర్ పరేల్ వంతెన పై అకస్మాత్తుగా ప్రమాదానికి గుర్రై చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మరణించారు. మహాసభ ఒక మంచి సభ్యుడినే కాకుండా వర్ధమాన క్రీడాకారున్ని కోల్పోయింది. ఆయన ఆత్మకు శాంతి కలగాలనీ ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నాం.



*With best compliments from :*

Programmes aired in ETV2 i NEWS

**Rallapalli Ravikumar,** Astrologer

M.A. (Astrology) & Advance Course in Numerology

**99490 97987 / 9652866661**

జాతక చక్రములు వేయుట ◆ వివాహ పొంతనం చెప్పబడును. ◆ విద్యా, ఉద్యోగ ఆలస్యం, వివాహ, మరియు అన్నిరకాల సమస్యలకు పరిష్కారములు చెప్పబడును.

◆ నవగ్రహజపాలు ◆ రుద్రాభిషేకం ◆ సూర్య నమస్కారాలు ◆ గణపతి హోమం ◆ చండీ హోమం ◆ ప్రతిష్ఠలు, యాగాలు స్వీయ పర్యవేక్షణలో చేయించబడును.

Flat No. 401, Signet Avenue, NABARD Bank Lane,
RTC X Roads, Hyderabad - 500 020.
rallapalliravi@gmail.com

Advt.

ESTD. - 1997

VIVEK CLASSES

# VIVEK CLASSES

((Classes Known for Best Results))

New Branch Opened Behind Jijamata Bus Stop For Following.....

e-class™ Learning Centre

## Kinder Garden

(PLAY GROUP, NURSERY, JR. KG, & SR. KG)

**I$^{st}$ to IV$^{th}$**

**V$^{th}$ to IX$^{th}$**

**S. S. C**

**H. S. C Commerce**

**(S.P/ Maths/IT)**

**Admission Started for the Academic Year 2014-2015**

**Private S.S.C And H.S.C Commerce Batches**

Advt.

**Contact : 9769258327 / 9664548299 /9029211830**

**Head Office :**
B.D.D. Chawl No. 84/19,
Ground Floor, Worli,
Mumbai-400 018.

**Branch :**
Behind Jijamata Bus Stop,
Nalanda Gyan Kalamandir,
Worli, Mumbai - 13.

# HORIZON GROUP

Builders & Developers





**A-245, Balaji Bhavan,**
**Plot No. 42A,**
**Sector-11,**
**CBD Belapur,**
**Navi Mumbai - 400 614**

**Tel.: 022-27560442**
**E-mail: reddymk@gmail.com**
**www.horizonlivingspaces.com**

Advt.